ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

ఉదయం

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

Telephone . 4343

సంపుటి 9 : సంచిక 81 | విజయవాడ, సెప్టెంబరు 21, 1968 శనివారం | 6 పేజీలు : 12 పైసలు

చందా రేట్లు

| | ఏజెంట్ ద్వారా రూ. పై. | పోస్టు ద్వారా రూ. పై. |
|---|---|---|
| ఒక మాసానికి | 3-75 | 5-00 |
| మూడు మాసాలకు | 11-25 | 15-00 |
| ఆరు మాసాలకు | 22-50 | 30-00 |
| సంవత్సరానికి | 45-00 | 60-00 |

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 334 విజయవాడ-2

## విచిత్రమైన యువతి

మూనిచ్, సెప్టెంబర్ 20 — బవేరియా రాష్ట్రంలోని పందొమ్మిది సంవత్సరాల యువతి ప్రదర్శిస్తున్న అద్భుతమైన శక్తులు శాస్త్రవేత్తలకే తెగని సమస్యగా తయారైనాయి. ఆమె సమక్షంలో టెలిఫోన్లు వాటంతట అవే మోగుతాయట. ఎవ్వరూ ముట్టుకోకుండానే కుర్చీలు, బల్లలు నడిచిపోతాయట. పటాలు గోడలపై నుంచి వాటంతట అవే పడిపోతున్నవట. ఈ విషయాన్ని డాక్టర్ కార్లర్ అనే శాస్త్రవేత్త ఒక సైన్సు కాంగ్రెసులో చెప్పబోతూ భౌతికశాస్త్రం కొత్త పరిస్థితిని ఎదుర్కొంటున్నదని అన్నాడు.

# తంతి, తపాలా కార్యాలయాలలో యథాప్రకారం పని ప్రారంభం

## అరెస్టు అయినవారు మినహా మిగిలిన ఉద్యోగులందరు పనిజరు

### ఢిల్లీలో లాఠీచార్జీపై విచారణకు కేంద్ర మంత్రి శ్రీ జగన్నాథరావు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20— దేశంలోని అన్ని తంతి తపాలా కార్యాలయాలలోను, టెలిఫోను ఎక్స్ఛేంజ్‌లలోను తిరిగి మామూలుగా పని ప్రారంభమైంది.

ఇంద్రప్రస్థ ఎస్టేట్‌లోని కేంద్ర పబ్లిక్ వర్క్సు కార్యాలయంలో లాఠీచార్జీకి ఉత్తరువులిచ్చిన పోలీసు అధికారులపైన, అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్‌పైన వెంటనే చర్య తీసుకోవాలని కేంద్ర గృహ నిర్మాణాల, వర్క్సు శాఖల మంత్రి శ్రీ జగన్నాథ రావు నేడు హోం శాఖ మంత్రి శ్రీ వై. బి. చావన్‌ను రెండవ సారి కలుసుకొని కోరారు.

అరెస్టుఅయినవారు మినహా మిగిలిన ఉద్యోగులందరూ మామూలు వేళలకు వచ్చి పనిలో ప్రవేశించినట్టు తాజాగా ఇక్కడకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఢిల్లీలో రెండురోజులుగా సమ్మె చేస్తున్న ఆర్. ఎం. ఎస్. ఉద్యోగులు నేడు తిరిగి పనిలో ప్రవేశించారు.

ఢిల్లీలో, మరికొన్ని ప్రాంతాలలోను ఇంటింటికి పోస్టులో వచ్చిన వస్తువుల బట్వాడా పాక్షికంగా జరుగుతున్నది. అరెస్టులు చేయడం మూలంగా న్యూఢిల్లీలోని కేంద్ర తపాలా కార్యాలయంలో ఉత్తరాల కార్యాలయం వద్దనే యిస్తున్నారు.

కేరళలో విన్న పూర్తిగా దెబ్బతిన్న పోస్టల్ సర్వీసులు నేడు మామూలుగా పని చేస్తున్నాయి.

హైదరాబాద్, బెంగళూరు, పూనా, బొంబాయి, మద్రాసు, అహమ్మదాబాద్‌లలోని తపాలా కార్యాలయాలు, బ్రాంచ్ ఎక్స్ఛేంజ్‌లలోని ఉద్యోగులందరు పనికి హాజరైనట్టు, పని మామూలుగా జరుగుతున్నట్టు యిక్కడకు అందిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

జమ్మూ, కాశ్మీర్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలోని పోస్టల్ సర్వీసులన్నీ మామూలుగా పనిచేస్తున్నట్టు వార్త లందాయి.

అరెస్టు అయినవారు మినహా మిగిలిన వారందరూ పనులకు హాజరైనట్టు తంతి తపాలా శాఖోద్యోగుల జాతీయ సమన్వయ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. అయితే, కొంతమంది ఉద్యోగులను శాంతియుతంగా తమ పనులలోకి చేరనీయడం లేదని, కొందరిని తొలగిస్తున్నారని, కొంతమందికి సస్పెన్షన్ నోటీసులు యిస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఎటువంటి కారణం చెప్పకుండానే కొంతమంది పనివారిని కస్టడీలోకి తీసుకున్నారని కూడా ఆయన చెప్పారు.

#### శ్రీ చావన్‌కు శ్రీ జగన్నాథరావు విజ్ఞప్తి

శ్రీ జగన్నాథరావు విన్న పాయంత్రం హోం శాఖ మంత్రిని కలుసుకొని పోలీసు అత్యాచారాలను గురించి చర్చించారు. అంతకుముందు ఆయన సి. వి. డబ్ల్యు. కార్యాలయం సందర్శించి వచ్చారు.

కార్యాలయంలోని వివిధ గదులలోకి తాను వెళ్ళానని, నాన్-గెజిటెడ్ ఉద్యోగులనే కాకుండా అధికారులను, చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎస్. పి. కపూర్‌ను కూడా వివక్షణా రహితంగా కొట్టారని ఆయన తరువాత యు.ఎన్.ఐ. విలేకరితో మాట్లాడుతూ చెప్పారు.

పోలీసులు దుండగులను జాగ్రత్తగా పట్టుకొని శిక్షించడంపోయి, వారికి మతిచెడి వివక్షణారహితంగా లాఠీచార్జీ చేశారనడంలో తన కెలాంటి సందేహం లేదని కూడా ఆయన చెప్పారు.

సి. పి. డబ్ల్యు. కార్యాలయంలోని వివిధ భాగాలను చూచిన తరువాత, ఆయన ఉద్యోగుల నుద్దేశించి ప్రసంగించారు. చనిపోయినవారి కుటుంబాలకు ఒక్కొక్కదానికి అయిదువందల రూపాయల విరాళం ప్రకటించారు.

తమకు రక్షణ కల్పించలేకపోతే మంత్రి పనికి రాజీనామా ఇవ్వమని ఉద్యోగులు కోరారు.

సమ్మెలో పాల్గొనకుండా మాటికి 98 మంది పనిలోకి హాజరైనవారిపై దుర్మార్గంగా లాఠీచార్జీ జరపడం విచారించదగిందని, హోం మంత్రికి వారి కోర్కెలను తెలియజేస్తానని ఆయన హామీ యిచ్చారు.

ఎ. ఎస్. పి. ఏ. డి. ఎం. లను సస్పెండ్ చేయాలని వారు కోరుతున్నారు. న్యాయవిచారణ జరిపించాలని కూడా వారు కోరుతున్నారు.

గాయపడి ఆస్పత్రిలో వున్న చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎస్. పి. కపూర్‌ను మంత్రి చూచి వచ్చారు.

#### రాజస్థాన్‌లో

తంతి, తపాలా కార్యాలయాలతో పాటు అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు నేటి

(మిగతా 2 వ పేజీలో)

"ఏవిఁటర్రా, అంతా దిగులుగా వున్నారు?"

"ఏం లేదు ఊళ్ళోకి ఒక్కసారిగా అయిదారు కొత్త సినిమా లొచ్చాయి దేనికి వెళ్ళడమా అని పేచీలు పడుతున్నారు"

## "అవసరాలకు అనుగుణంగా వేతనాలు సాధ్యంకాదు"

### దేశ ఆర్థిక పరిస్థితి ఇంకా అస్థాయికి చేరుకొనలేదని ప్రధాని ఇందిర స్పష్టీకరణ

#### సమ్మెలు, మూసివేతలవల్ల అభివృద్ధి మందగించడంతప్ప ఫలితం వుండదని హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20— ప్రతి పౌరునికి అవసరాలకు అనుగుణంగా వేతనాన్ని సమకూర్చే స్థితిలో ప్రభుత్వంగాని, దేశంగాని వున్నదని భావించడం వాస్తవ విరుద్ధం కాగలదని నేటి రాత్రి జాతి నుద్దేశించి రేడియో ప్రసంగం చేస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఉద్బోధించారు.

లాటిన్ అమెరికా దేశాల పర్యటనకు బయలుదేరడానికి కొన్ని గంటలు ముందున రేడియోలో ప్రసంగిస్తూ, ద్రవ్యోల్బణంవల్ల ప్రజలందరికీ నష్టం వాటిల్లిన విషయం వాస్తవమేనని ప్రధాని శ్రీమతి గాంధి పేర్కొన్నారు. అయితే సమ్మెలు, పారిశ్రామిక సంఘాల మూసివేతవల్ల అభివృద్ధి మందగించగలదని ప్రధాని స్పష్టం చేశారు.

గత సంవత్సరమంచి దేశ ఆర్థిక వ్యవస్థ గణనీయంగా అభివృద్ధి చెందినదని ప్రధాని వివరించారు. అయితే సాధించిన అభివృద్ధితో సంతృప్తిపడి ప్రయోజనం లేదని. ఇంకా సాధించివలసింది. కష్టనష్టాలను అనుభవించవలసిన సమయం ఇంకా చాలా వుందని శ్రీమతి గాంధి హెచ్చరించారు.

"ఇతరులపై ఆధారపడి వుండడానికి గాని, లేదా అలసత్వంగా వుండడానికిగాని ఇది సమయంకాదు, శ్రమించి పనిచేయడానికి ఇదే తగిన సమయం" అని ప్రధాని ఉద్బోధించారు.

#### ధరల అదుపుకు చర్యలు

ధరలను స్థిరీకరించడానికి ప్రభుత్వం సాధ్యమైనంతగా కృషిచేస్తున్నట్టు ప్రధాని చెప్పారు. వచ్చే కొద్ది ఆదాయంలో కుటుంబ నిర్వహణ చాలా కష్టమన్న సంగతి తమకు తెలుసునని, అయితే సమ్మెలు, మూసివేతలవల్ల అభివృద్ధి మందగించడమే తప్ప ఎట్టి ప్రయోజనం వుండబోదని ప్రధాని హెచ్చరించారు.

కర్తవ్య నిర్వహణను, బాధ్యతను విస్మరించకుండా సమ్మె కాలంలో డ్యూటీకి హాజరైన ఉద్యోగులను శ్రీమతి గాంధి అభినందించారు.

అయినా స్వార్థప్రయోజనాల నాసించి కొన్ని శక్తులు ఉద్యోగులలోని ఒక వర్గం వారిని రెచ్చగొట్టి పనిలోకి హాజరుకాకుండా చేశాయని అంతేకాకుండా ఆ శక్తులవల్ల దౌర్జన్య చర్యలు కూడా జరిగాయని ప్రధాని పేర్కొన్నారు.

పోలీసు కాల్పులలో "విలువైన ప్రాణాలను" కోల్పోయిన వారి కుటుంబాలకు శ్రీమతి గాంధి తమసానుభూతిని తెలిపారు.

ఇట్టి అవాంఛనీయ సంఘటనలు అనవసరంగా జరిగిపోయినవని, మొత్తం దేశ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వోద్యోగుల సమస్యలను సానుభూతితో పరిశీలించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగావున్న తరుణంలో సమ్మె జరగడం, దౌర్జన్య చర్యలు జరగడం, అవాంఛనీయమని ప్రధాని స్పష్టం చేశారు.

#### అస్సాం పునర్వ్యవస్థీకరణ

అస్సాం పునర్వ్యవస్థీకరణ పథకం విషయమై ప్రస్తావించి, వివిధ వర్గాలవారిని సంతృప్తి పరచడానికి అట్టి నిర్ణయం గైకొనడం జరిగిందని ప్రధాని వివరించారు.

"ఉజ్వల భవిష్యత్తుకోసం మనమంతా సుహృద్భావంతోను, సదవగాహనతోను

(మిగతా 3 వ పేజీలో)

## ఆర్డినెన్సుపట్ల కేరళ ప్రభుత్వం వైఖరి

### కేంద్ర న్యాయ శాఖమంత్రి శ్రీ పి. గోవిందమీనన్ విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20— కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంలో జారీ చేసిన ఆర్డినెన్సును కేరళ ప్రభుత్వం అమలుచేయకపోవడం సహాయ నిరాకరణ, కేంద్రాన్ని ఉల్లంఘించడం వూర్తిమేరకే ప్రజలవల్ల బాధ్యతా రహితంగా ప్రవర్తించడమేనని న్యాయ శాఖమంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడిక్కడ విమర్శించారు.

ఆయన నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో పాల్గొన్నప్పుడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కేరళ దిక్కరించడంతో రాజ్యాంగ రీత్యా రాగల చిక్కులను గురించి విలేకరులు ప్రశ్నించగా ఆయన పై విధంగా చెప్పారు.

## ఇంద్రప్రస్థభవన్‌లో ఉద్యోగులు పనికి హాజరు కాలేదట

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20— ఇంద్రప్రస్థభవనంవద్దగల కేంద్ర పబ్లిక్‌వర్క్సు శాఖ ఉద్యోగులు నేడు ఆఫీసుకు హాజరు కాలేదు.

విన్న ఇక్కడ జరిగిన లాఠీ ఛార్జీపై న్యాయ దర్యాప్తు జరపాలని కోరుతూ భవనం వెలుపల వారు ప్రదర్శనలు జరిపారు.

వర్క్సు మంత్రి శ్రీ జగన్నాథరావు ఉద్యోగులనుద్దేశించి ప్రసంగించారు.

కొంతసేపు శ్రీ జగన్నాథరావు ప్రసంగానికి ఉద్యోగులు అంతరాయం కలిగించారు కాని, సీనియర్ ఆఫీసర్లు శాంతపరచిన తర్వాత శ్రీ రావు తన ప్రసంగాన్ని కొనసాగించారు.

తూర్పు గోదావరి జిల్లా 14 పంచాయతీలలో నూటికి నూరు పాళ్ళు పన్నులు వసూలయినట్టు జిల్లా కలెక్టర్ శ్రీ పి.ఎస్. కృష్ణన్ వెల్లడించారు.

## విజయవాడ సమీపంలో రైలుపట్టాలపై నాటు బాంబు

విజయవాడ, సెప్టెంబర్ 20 — విజయవాడ రైల్వే స్టేషన్ అవుటర్ సిగ్నల్‌కు సమీపంలో రైలు పట్టాలపై ఎవరో విద్రోహులు పెట్టిన నాటు బాంబును సకాలంలో ఒక గాంగ్‌మన్ గుర్తించడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిపోయింది.

డేవిడ్ అనే గ్యాంగ్‌మన్ నేటిఉదయం ఎనిమిది గంటలకు రైలుపట్టాలపై అమర్చిన ఈ నాటు బాంబును చూసి వెంటనే అధికారులకు,పోలీసులకు తెలియజేశారు.

భాజీపేట, విజయవాడ రైలులో అవుటర్ సిగ్నల్స్‌కు 115 మీటర్లదూరంలో స్లీపర్ల క్రింద అమర్చబడిన ఈ నాటు బాంబును గ్యాంగ్‌మన్ గుర్తించారు.

ఒకటిన్నర అంగుళాల వ్యాసం, 15 అంగుళాల పొడవువున్న ఈ నాటు బాంబుకు నాలుగడుగుల పొడవువున్న ఫ్యూజ్‌వైరు కట్టబడివున్నది.

అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్, ఇతర రైల్వే అధికారులు, విజయవాడ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్, నాటుబాంబు దొరికిన ప్రాంతానికి వెళ్ళి పరిశీలించారు. నాటు బాంబు పైభాగం పట్టీలో కప్పబడివున్నది.

రైలు పట్టాలపై చివరగా వెళ్ళిన రైలు భాజీపేట-మద్రాసు ఎక్స్‌ప్రెస్, తరువాత పట్టాలను పరీక్షించే వరకు పూరీ-హైదరాబాద్ ప్యాసింజర్ రైలును రాయనపాడువద్ద నిలిపివేశారు.

పకాలంలో నాటుబాంబును కనిపెట్టి, పెద్ద ప్రమాదాన్ని తప్పించినందుకు గ్యాంగ్‌మన్ డేవిడ్‌కు రెండు వందల రూపాయల బహుమతిని డివిజనల్ సూపరింటెండెంట్ ఇచ్చారు.

## రాష్ట్రంలో తయారైన వస్తువులకు ధరల హామీ

### —రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 20 — రాష్ట్రంలో తయారైన వస్తువులకు ధరల హామీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం దృఢ నిర్ణయం తీసుకున్నది. కేంద్ర ప్రభుత్వం ఇందుకు వ్యతిరేకంగా ఇచ్చిన సలహాను అది త్రోసిపుచ్చింది.

విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. వి. గురుమూర్తి ఆ సంగతి తెలియజేశారు.

పారిశ్రామికంగా ఇప్పటికే వెనుకబడి వుండగా రాష్ట్ర వస్తువుల ధరలకే ప్రాధాన్యత ఇవ్వాలన్న పద్ధతిని వదులుకోలేనని, కేంద్రం కనుక తన ఆర్డర్లను వెనుకబడిన రాష్ట్రాలకే ఇచ్చినట్టయితే ఇది సాధ్యమని అడుగు పేర్కొన్నారు.

కోట్ల విలువ మేరకు రాష్ట్రంలోనే ఆర్డర్లను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వగలదని. రాష్ట్రీయ పరిశ్రమలను ప్రోత్సహించేందుకే ధరల ప్రాముఖ్యత విధానం రూపొందించబడిందని మంత్రి గురుమూర్తి వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వాలు తమకు కావలసిన సరకులకు ఆర్డర్లు ఇచ్చేటప్పుడు రాష్ట్రీయ వస్తువులకే ప్రాధాన్యత నివ్వాలన్న సిద్ధాంతం వలదని కేంద్రం ఇటీవలే రాష్ట్రాలకు ఒక లేఖ వ్రాస్తూ సలహా ఇచ్చింది.

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల నన్నిటికీ రాష్ట్రీయ వస్తువులనే కొనుగోలు చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వం సలహా ఇచ్చింది.

## కేంద్రానికి కేరళ సమాధానం

త్రివేంద్రం, సెప్టెంబరు 20 — అత్యవసర సర్వీసుల నిర్వహణ ఆర్డినెన్స్ క్రింద అవసరమైన అన్ని చర్యలూ తీసుకున్నామని, అందుమూలంగానే రాష్ట్రంలో పరిస్థితి విన్న మామూలుగానే ఉంది, శాంతియుతంగా గడిచిపోయిందని కేరళ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపించిన లేఖలో తెలియజేసింది.

రాజ్యాంగంలోని 356 నిబంధన క్రింద రాష్ట్రం బాధ్యతలను గుర్తుచేస్తూ కేంద్ర ప్రభుత్వం పంపించిన లేఖకు సమాధానంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ లేఖ పంపించింది.

అత్యవసర సర్వీసుల ఆర్డినెన్స్ క్రింద పంపించిన సూచనలను పాటించకూడదని రాష్ట్రప్రభుత్వం సెప్టెంబరు 17 వ తేదీన చేసిన నిర్ణయం దృష్ట్యా కేంద్రప్రభుత్వం ఆ లేఖ వ్రాసింది.

అత్యవసర సర్వీసుల నిర్వహణ ఆర్డినెన్స్‌లోని నిబంధనలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని, అవసరమైన చర్యలన్నింటిని తీసుకున్నదని రాష్ట్ర ప్రభుత్వం తన లేఖలో తెలియజేసింది.

మా అన్నయ్య నిరపరాధి.... దేవుడు లాంటి మా అన్నయ్యను అరెస్టుచేయటానికి వీలులేదు!

ఈ అన్నాచెల్లెలు అనురాగం

రవీంద్రనాథ్ టాగూర్ నవల

నాలుగు కళ్ళు

నేడే చూడండి!

సకుటుంబ సమేతంగా చూడవలసిన చిత్రం

ఆంధ్ర-నైజాం-లక్ష్మి సెడెడ్-డయలక్ష్మి

సర్వసదస్యులకు 10% రిబేటు

"కోప్-ఫాబిక్స్"

చేనేత వస్త్రముల అమ్మకంపై

ది 21-9-68 నుండి 1-10-68 వరకు

సెప్టెంబరు 22 వ తేదీ ఆదివారం మినహాయించి 10 రోజులు

మా అన్ని విక్రయశాలలలోను, ఈ సంఘమునకు అనుబంధింపబడిన అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘములలోను లభించును.

కావలసిన చేనేత వస్త్రములను ఇప్పుడే కొని లాభం పొందండి.

ఆంధ్ర చేనేత సహకార సంఘము లిమిటెడ్,

విజయవాడ - 3.

- ఉత్తమమైన పనామా చేల్లగా సున్నితంగా, తాజాగా, సువాసనగల పనామా.
- భారతదేశమంతా లక్షలాది పొగద్రాగు జనులకు అతి ప్రియమైనది.
- అత్యధికంగా అమ్మబడే బ్రాండ్లలో అది అగ్రశ్రేణికి చెందినది.
- అతి సుందరమైన ప్యాకెట్టు! భారతదేశంలో మొట్టమొదట వెలువడిన "పౌచ్" ప్యాకింగ్.

పనామా సిగరెట్లు

గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56

భారతదేశమందు ఇట్టి పరిత్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT (P) - 673 Tel Greaves Advtg.

1966 సెప్టెంబర్ 21 శనివారం
శ్రీ కీలకనామ సంవత్సర
భాద్రపద బహుళ చతుర్దశి
చతుర్దశి: పా॥ 6.15 వుం: రా॥ 12.22
వర్జ్యం ఉ॥ 8.42 నుంచి 10.16 వరకు

• • •

1966 సెప్టెంబర్ 22 ఆదివారం
శ్రీ కీలకనామ సంవత్సర
భాద్రపద అమావాస్య
అమావాస్య: పా॥ 4.38 ఉత్తర: రా॥ 11.21
వర్జ్యం: ఉ॥ 7.16 నుంచి 8.48 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

## ఉద్యోగుల సమ్మె

కేంద్ర ప్రభుత్వోద్యోగులు చేసిన సమ్మె పాక్షికంగానే విజయం పొందింది ఉద్యోగుల ప్రతినిధులు మాత్రం అది పూర్తిగా విజయవంతమైనట్టు ప్రకటించారు కేంద్ర ప్రభుత్వం అది నిజంకాదని. నూటికి తొంభై వంతులమంది సమ్మెలో పాల్గొనలేదని చెబుతున్నది ఈ రెండింటిలోను కొంత అతిశయోక్తి వుండవచ్చు కాని, మొత్తంపై దాన్ని విజయవంతమైన సమ్మెగా లెక్కకట్టడం కష్టమే

ఇందుకు ముఖ్యంగా అభినందించవలసింది ఉద్యోగులను, వారి బాధ్యతాయుత ప్రవర్తనను మొత్తంపై వారి ప్రవర్తన హుందాగా వున్నది ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వోద్యోగులు అత్యంత సంయమనంతో వ్యవహరించారు. అవాంఛనీయ సంఘటనలు మన రాష్ట్రంలో జరగనేలేదు.

అయితే, ఉత్తర భారతంలోను తూర్పున అస్సాంలోను ప్రభుత్వోద్యోగులు సంయమనం విస్మరించి ప్రవర్తించడం జరిగిన కొన్నిసందర్భాలున్నాయి దీనివల్ల పోలీసులు జోక్యం చేసుకోవడానికి ఒక అవకాశమిచ్చినట్టు అయింది పఠాన్‌కోట, బికనీర్, గౌహతి మొదలైన చోట్ల పోలీసు కాల్పులు జరిగాయి ఢిల్లీలో లాఠీచార్జీ తీవ్రంగా జరిగింది. ఈ సంఘర్షణలో పదిమంది మరణించారు. మరొక వ్యక్తి ప్రమాదానికిలోనై చనిపోయాడు ఇంతమంది మరణానికి లోనుగావడం ఎంతైనా విషాదకరం మొత్తం పదకొండు మంది ప్రాణాలు సమ్మెకు బలి అయిపోవడం అసలు సమ్మె ఉద్యమానికే మాయని మచ్చ తీసుకువస్తున్నది. నిన్న మొన్నటివరకు వారు తెచ్చే జీతం రాళ్ళపై ఆధారపడిన కుటుంబాలు వారి అకాల మరణంతో నిరాధారమైపోయాయి. ఈ లోటు ఎవ్వరు తీర్చలేనిది మృతుల కుటుంబాలకు ప్రజల ప్రగాఢ సానుభూతి వుంటుందని వేరే చెప్పనక్కరలేదు.

సమ్మె కార్మిక, ఉద్యోగి వర్గాల చేతిలోని ఆయుధం దాన్ని ఉపయోగించుకొనడానికి వారికి పూర్తి హక్కున్నది అయితే, దాన్ని బాధ్యత, సమయానమయాలు ఎరిగి ఉపయోగించుకొనడం కూడా అవసరం సమ్మెచేస్తే ప్రశాంతంగా, శాంతియుత సత్యాగ్రహ పద్ధతులలో జరగాలి అలాకాక. అది దౌర్జన్యకర చర్యలకు దారితీస్తే విషాద ఫలితాలు తప్పవు.

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వోద్యోగులు సమ్మెచేయడం ఇది రెండవసారి మొదటిసారి 1960 జూలైలో జరిగింది అయిదు రోజుల పాటు జరిగిన అప్పటిసమ్మె ఏడుగురిని బలిగొన్నది. మొన్న ఒక్కరోజు మాత్రమే జరిగిన సమ్మె పదకొండు ప్రాణాలను బలిగొన్నది, సమ్మె చేయడం అనివార్యమని భావిస్తే భావించవచ్చునుగాని, ఈ విధంగా ప్రాణనష్టం జరిగే విధంగా సమ్మెచేయడం అవసరమా? ఇందుకు బాధ్యత ఉద్యోగులను సమ్మెకు పురికొల్పిన నాయకులపై లేదా?

సమ్మె సందర్భంలో వెల్లడైన మరొక శోచనీయ సంఘటన వున్నది కేరళలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందినవారే సమ్మెను ప్రోత్సహించారు వారి దృష్టిలో కేంద్ర ప్రభుత్వం పరదేశ ప్రభుత్వం కాబోలు కేంద్రం మొన్నటి సమ్మెను క్రమ విరుద్ధమని ఆర్డినెన్స్ ద్వారా ప్రకటించింది కేంద్రందృష్టిలో చట్టవిరుద్ధమైన సమ్మె రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో చట్టబద్ధం ఎలా అయింది? దాన్ని తగు విధంగా ఎదుర్కోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి లేదా? పైపెచ్చు తన ఉద్యోగులను కూడా కేంద్ర ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా పంపడం కేరళ ప్రభుత్వానికి తగునా? దీన్ని పురస్కరించుకుని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వంపై రాజ్యాంగబద్ధంగా చర్య తీసుకొంటే అది సమర్థింపదగినదే కాదా?

ఏ అవాంఛనీయ సంఘటనలు జరిగినా మొత్తంపై సమ్మె దేశానికి పెద్ద ఇబ్బంది కలిగించకుండానే, ప్రశాంతంగానే జరిగిపోయింది. ఉద్యోగులపై ప్రతీకార చర్యలు గైకొనవలదని వారి నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు హోం మంత్రి శ్రీ చవాన్ ప్రకటనను బట్టి ఈ విజ్ఞప్తిని ఆయన సానుభూతితో పరిగణించగలరని, ఉద్యోగుల కోర్కెలను కూడా సానుభూతితో పరిశీలించగలరని భావన కలుగుతున్నది ఇది సముచితమే. ఈ మేరకు శ్రీ చవాన్ ఇదివరకే కొన్ని హామీ లిచ్చారు. వాటిని ఇప్పుడు పాటించగలరనే ఆశించవచ్చు ముఖ్యంగా కరవుభత్యాన్ని వేతనంలో కలిపివేసే సమస్యను మధ్యవర్తిత్వానికి నివేదించే విషయమై ఇంకా సంప్రతింపులకు అవకాశం వున్నది. ఏమైనా ప్రభుత్వం, దాని ఉద్యోగులు ఈ విషయాలన్నిటిని తమలో తాము సంప్రతింపులద్వారా పరిష్కరించుకొనాలి.

అయితే వేతనాల సమస్య ఎప్పటికో ఒకప్పటికి, ఎక్కడో ఒకచోట తెగే సమస్యకాదు. అది ధరల సమస్యతో ముడివడి వున్నది. ధరలు అదుపులేకుండా పెరిగిపోతున్నంతకాలం ఉద్యోగుల నుంచి అధిక వేతనాలకై ఒత్తిడి వస్తూనే వుంటుంది. దీన్ని శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు గైకొనాలి. ధరల స్థిరీకరణకు ప్రభుత్వంవైపు నుంచి చిత్తశుద్ధితో కూడిన సమర్థమైన ప్రయత్నం ఇంతవరకు జరగనేలేదు. ఇకనైనా ఇట్టి ప్రయత్నం జరగాలి లేకపోతే, కేంద్ర ప్రభుత్వోద్యోగులే కాదు, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు, ఇంకా తదితర రంగాలలో వేతనాలపై ఆధారపడి జీవిస్తున్నవారు అధిక వేతనాలకై ఒత్తిడి చేయడం మానరు మన ఆర్థిక వ్యవస్థ ఇట్టి ఒత్తిడుల మూలంగానే సంక్షోభానికి లోనౌతున్నది కనుక ప్రభుత్వం దీన్ని అత్యవసర సమస్యగా భావించి పరిష్కారోపాయాన్ని అన్వేషించాలి

## మలేసియా, ఫిలిప్పీన్స్

ఉత్తర బోర్నియో (సాబా)కోసం మలేసియా, ఫిలిప్పీన్స్ మధ్య తగాదా కొత్తగా తలెత్తిందిశాదు మలేసియా అవతరించినప్పటినుంచి వున్నవే.

సాబాను ఫిలిప్పీన్స్‌లో అంతర్భాగంగా ప్రకటిస్తున్న ఒక బిల్లును ప్రెసిడెంట్ మార్కోస్ మొన్న శాసనం చేశారు. దీనికి ఆగ్రహించిన మలేసియా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్ మనీలాతో తమ దౌత్య సంబంధాలను రద్దుచేసుకున్నారు.

దీనితో ఇటీవల కొన్ని సంవత్సరాలుగా అణగి మణగివున్న ఈ సమస్య తిరిగి రగులుకున్నది ఇది పెద్ద సంక్షోభానికి దారితీయకుండా అడ్డుపడవలసిన బాధ్యత ఐక్యరాజ్య సమితిపై, దాని ప్రధాన కార్యదర్శి ఊథాంట్‌పై వున్నది.

ఇండోనీసియా కూడా ఒకప్పుడు ఈ వివాదంలో వుండేది కమ్యూనిస్టు ప్రభావంలో పడిన సుకర్ణో మలేసియా నిర్మాణాన్ని ప్రతిఘటించాడు సాబాను మలేసియాలో చేర్చడానికి వీలులేదని అతని వాదం. ఫిలిప్పీన్స్‌తో కలిసి అతడు మలేసియాను అణచివేయడానికి ప్రయత్నించాడు కాని, అతని ప్రయత్నం విఫలమైంది ఆ తర్వాత అతడు పదవీ భ్రష్టుడు కూడా అయ్యాడు ఇప్పుడు సుహార్తో నాయకత్వానవున్న ఇండోనీసియా మలేసియాతో, రాజీపడి మైత్రితో వ్యవహరిస్తున్నది.

కాగా, ఫిలిప్పీన్స్ ఇంతకాలం తర్వాత తిరిగి సాబాపై తనకు హక్కు గలదని వాదిస్తూ తగవు తెచ్చుకొనడం శోచనీయం. 1878 లో ఉత్తర బోర్నియో బ్రిటిష్‌వారికి దత్తంకావడం అమ్మకంద్వారా జరిగిందికాదని, కౌలుకు మాత్రమే దాన్ని అప్పటి సుల్తాను బ్రిటిష్‌వారికి ఇవ్వడం జరిగిందని ఫిలిప్పీన్సు వాదం. ఈ వాదాన్ని పురస్కరించుకునే అది దాన్ని ఇప్పుడు తన భూ భాగంగా పరిగణిస్తూ మలేసియాతో విరోధం పెట్టుకుంటున్నది.

ఒకప్పుడు మలేసియాకు, ఇండోనీసియా, ఫిలిప్పీన్స్‌లకు మధ్య వివాదం కమ్యూనిస్టులకు మాత్రమే ఉపయోగపడింది. దాన్ని ఆధారం చేసుకుని చైనా ఆగ్నేయాసియాలో ఉద్రిక్తతను పెంచి పోషించింది. ఇప్పుడు ఫిలిప్పీన్స్ ఆనాటి వాదాన్ని తిరిగి లేవనెత్తడం ఆగ్నేయాసియా రాజ్యాలకు కాక చైనాకే ఉపయోగపడుతుంది. ఆగ్నేయాసియాలోనివన్నీ చిన్నరాజ్యాలు, బలహీన దేశాలు అవి తమలో తాము ఆర్థికంగా, సైనికంగా సహకరించుకోవడం పోయి తగవులాట పెట్టుకొనడం వాటికి క్షేమంకాదు. ఫిలిప్పీన్స్ సాబాపై తనకు హక్కు కలదనుకుంటే దాన్ని ఐక్యరాజ్యసమితి మధ్యవర్తిత్వంద్వారా తేల్చుకొనడమే మంచిది.

# అస్సాంలో కొత్త కొండజాతి రాష్ట్రం—కొన్ని వింతలు, విశేషాలు

అస్సాంలో కొత్తగా ఏర్పడే "మేఘాలయ" రాష్ట్రానికి అస్సాంలోని మైదాన ప్రాంతాలేగాక, ఇండియాలోని ఇతర భాగాలతో సయితం ప్రాచీన సంబంధాలున్నాయి. ఈ కొత్త రాష్ట్రం గారో, ఖాసీ జయంతా కొండ జిల్లాలతోను, బహుశా తరువాత మికిర్, ఉత్తర కాచార్ కొండలతోను ఏర్పడవచ్చు.

పాండవులైన భీమార్జునులు అస్సాం వెళ్ళి, అక్కడి గిరిజన కన్యలను వివాహం చేసుకున్నారు. భీముడు హిడింబిని వివాహం చేసుకున్నాడు. ఆమె ఇప్పటి కాచార్‌కు ఉత్తర భాగంలో నివసించి వుంటుంది. అర్జునుడు ఈ ప్రాంతానికి రెండు సార్లు వచ్చాడు. ఒకసారి చిత్రాంగదను, మరొకసారి ఉలూచిని వరిణయ మాడాడు, ఉలూచి నాగకన్య. చిత్రాంగదవల్ల అర్జునునికి ఒక కుమారుడు కలిగాడు, అర్జునుడు రెండవసారి అస్సాంను సందర్శించినప్పుడు అతడు తన తండ్రి అని తెలియక అర్జునునితోనే పోరాడాడు. అలాంటి మహావీరుడు బభ్రువాహనుడు.

### కురుక్షేత్ర యుద్ధం

పోతే, మహాభారతంలో అస్సాంకు సంబంధించి మరొక ప్రస్తావనుంది, ప్రాగ్జ్యోతిషపురపురాజు భగదత్తుడు తన ఏనుగులతోను, కాల్బలంతోను కౌరవులకు దానవగా నిలిచాడు. అతని సైన్యంలో హెచ్చుమంది గిరిజనులేనన్న విషయం విదితమైనది. ఎందువల్లనంటే మహాభారతంలో వారిని అసురులని వ్యవహరించారు.

బ్రిటిష్‌వారి హయాంలో మిగిలిన మైదాన ప్రాంతం నుంచి వేరు చేయబడినప్పుడు తప్ప ఈ ఖాసీగారో కొండ జాతుల వారికి మిగిలిన భారతదేశంతో సన్నిహిత సంబంధాలు వున్నాయి. ప్రాగ్జ్యోతిషపురం ప్రస్తుత రామాయణంలో కూడా వుంది. మికిర్ జాతివారు తాము వారి సంతతి వారమని చెబుతారు. కౌటిల్యుని అర్థశాస్త్రం కూడా అస్సాంలోని కొన్ని భాగాలను పేర్కొంటున్నది. కొండ ప్రాంతాలతో పాటు మైదాన ప్రాంతాలపై కూడా ఆధిపత్యం చెలాయించిన భాస్కర వర్మతో హర్షవర్ధనునికి సన్నిహిత సంబంధాలు కలవు.

### పిల్లలకు తల్లిఇంటిపేరు

ఈ రకమైన రాజకీయ, ఆర్థిక, మత సంబంధమైన సంబంధాలున్నప్పటికీ, అస్సాంలోని కొండ ప్రాంతాలు తమ స్వీయ సంస్కృతిని కాపాడుకున్నాయి. ఖాసీ ప్రజలు ఇతర ప్రజలతో కలిసిమెలిసి తిరిగినా, తమ ప్రత్యేక వివాహ వ్యవస్థను కోల్పోలేదు. పిల్లలకు తల్లి ఇంటిపేరే వస్తుంది కాని. తండ్రి ఇంటిపేరు రాదు. అసలు పెండ్లికొడుకు పెండ్లికూతురు గ్రామంలోనే అత్తవారింట్లోనే స్థిరవడారి. అయితే. ఇప్పుడు ఈ పద్ధతి మారుతున్నది. భర్త ఉద్యోగం కనక ఖాసీకొండలకు దూరంగావుంటే. భార్యకూడా అతనితో వెళుతున్నది. ఇతర సందర్భాలలో భార్య గ్రామంలోనే భార్యాభర్తలిద్దరు కొత్తగా ఇల్లుకట్టుకుని వుంటారు.




ఖాసీ కొండజాతిలో అనేక తెగలున్నాయి. ఈ తెగలవారు పరస్పరం పెండ్లిచేసుకోవచ్చు గాని సాధారణంగా అలా చేయరు.

ఇక్కడ మనకు మైదాన ప్రాంతాలలోని కుల వ్యవస్థ ప్రభావంకనబడుతుంది. అయితే, ఈ తెగల వారిని అసలు ఖాసీజాతి తమజాతిగా పరిగణించరు. ఈ ఖాసీలలో కొందరు హిందువులుకాగా, మరి కొందరు క్రైస్తవులు. కొందరికి ఏ మతం లేదు.

అయితే, ఈ విభేదాలను అధిగమించే అనుబంధాలు కూడా వున్నాయి. ఖాసీ జాతివారు జరిపే పండుగలలోనేమి, ఉత్సవాలలోనేమి మత, తెగ వివక్షణలేకుండా అందరు పాల్గొంటారు. తమ ప్రాచీనత, ధైర్య సాహసాలను చూచి ఖాసీజాతి వారు గర్విస్తారు.

ఖాసీ కొండలలో మొక్కజొన్న, బంగాళాదుంప, ధాన్యం పండుతాయి. ఇక్కడ కాకిరాయి కూడా బాగా లభిస్తుంది. అందువల్ల చాలామంది ప్రజలు కమ్మరం పని చేస్తారు. బహుశా ఎప్పుడో ఒకప్పుడు ఇక్కడ ఒక ఉక్కుఫ్యాక్టరీ ఏర్పడవచ్చు.

ఇక ఈ రాష్ట్రంలోని గారో కొండల జిల్లాలో గారో జాతివారు నివసిస్తారు. ఇక్కడ నివసించే వారందరు గారో కొండజాతివారు. వీరు భూటాన్ ప్రాంతం నుంచి వచ్చినవారు. కాని, వీరిసంస్కృతి ఇండోనీసియన్ సంస్కృతికి సన్నిహితంగావుంటుంది.

### అత్తతో అల్లుని వివాహం

గారో ప్రజల వివాహాలు, వారసత్వంవిచిత్రంగా వుంటాయి. బహు భార్యాత్వం, బహు భర్తృత్వం వున్నాయి. ముందు స్త్రీలే తమకు కావలసిన భర్తను ఎన్నుకుంటారు. పురుషునికి కూడా ఆమె ఇష్టమైతే, ఆమె నిర్ణీత సమయంవరకు భర్తతోపాటు నివసిస్తుంది. అయితే, పురుషుడు తన అత్తగారు విధవ అయితే, ఆమెను వివాహం చేసుకుంటారు. అప్పుడు ఆ అత్తగారికి అతని వద్ద తనకూతురి కంటె అధిక్యం లభిస్తుంది.

ఇక వారసత్వంకూడా విచిత్రంగానే వుంటుంది. పురుషునికి మేనల్లుడు వుంటే అతడే ఆస్తికి వారసుడు. ఆ మేనల్లుడు తప్పనిసరిగా మేనమామగారి కూతురును వివాహమాడతాడు, మామగారు, పోతే ఆయన భార్యను అంటే అత్తగారిని కూడా వివాహమాడాలి. దీన్ని "నోకోం" పద్ధతి అంటారు.

ఖాసీ జాతివారి వలెనే గారో జాతివారు కూడా ఎప్పుడూ సరదాగా వుంటారు. నిరంతరం నృత్యాలు చేస్తుంటారు. వీరికొకూడా హిందువులు, క్రైస్తవులు, పాత గిరిజన ఆచారాలను పాటించేవారున్నారు. అయితే, వీరికొ చక్కని సమైక్యం వుంది. మైదానాలలోని ప్రజల చేతిలో తమ సంస్కృతి నాశనం కాకుండా గారో, ఖాసీ జాతుల ప్రజలు ఇటీవల ఒప్పందానికి వచ్చారు. తమ ప్రత్యేక సంస్కృతిని పరిరక్షించుకొనడానికి ప్రత్యేక రాష్ట్రం వీరికి తోడ్పడగలదు.

ఈ కొత్త కొండల రాష్ట్రం జనాభా ఏడు లక్షల 69 వేలు. వైశాల్యం 8, 700 చదరపు మైళ్ళు. దీనికి ప్రత్యేక అసెంబ్లీ, మంత్రివర్గం వుంటాయి. ఈ రాష్ట్రానికి అవసరమైన శాసనసభ్యుల్ని, కార్యనిర్వాహకాధికారాలు వుంటాయి, అయితే, శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యత మాత్రం అస్సాం రాష్ట్ర ప్రభుత్వానిదే, కాని. గ్రామ. పట్టణ పోలీసు దళాలు ఈ కొత్త రాష్ట్రప్రభుత్వం క్రిందేవుంటాయి, రెండు రాష్ట్రాలకు ఒకే గవర్నర్. ఒకే హైకోర్టు, ఒకే పబ్లిక్ సర్వీసు కమిషన్, ఒకే ఎలక్ట్రిసిటీబోర్డు వుంటాయి. ఈ నూతన రాష్ట్రావతరణ వల్ల కొండజాతి ప్రజల కోర్కెలు తీరగలవని. భారత దేశ సమైక్యం పటిష్టం కాగలదని ఆశించుదాము.

## విశాఖజిల్లా కాంగ్రెస్ కమిటీ ఎన్నికలు

### నామినేషన్లు దాఖలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, సెప్టెంబర్ 20— జిల్లా కాంగ్రెసు కమిటీ ఎన్నికల సందర్భంలో విశాఖపట్టణం టౌనులో తప్ప జిల్లాలోని కాంగ్రెసువాదుల మధ్య రాజీ కుదిరినట్టు తెలుస్తున్నది.

జిల్లా కాంగ్రెస్ కమిటీకి ఇతర కమిటీల ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేయబడినవి.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు హైదరాబాద్ నుంచి ఇక్కడకువచ్చారు. రిటర్నింగ్ అధికారి శ్రీ వి. నరసారెడ్డితో సంభాషణలు జరిపారు.

శ్రీ నరసారెడ్డి హైదరాబాద్ వెళ్ళారు. రెండు రోజులలో ఆయన తిరిగివస్తారని ఆ తర్వాత ఎన్నికలు పూర్తిచేస్తారని అనుకుంటున్నారు.

## ఉద్యోగుల చేరవేతకు బస్సులు

### కేరళ రోడ్డు రవాణా సంస్థ నిరాకరించినట్టు వెల్లడి

త్రివేంద్రం, సెప్టెంబరు 20— పనిలోకి వచ్చే ఉద్యోగులను కార్యాలయాలకు రీసుకురావడానికి కొన్ని బస్సులను బాడుగకు సరఫరా చేయవలసిందని కోరినప్పటికీ, కేరళ రోడ్డు రవాణా సంస్థ వారు బస్సులను పంపించడానికి నిరాకరించారని అకౌంటెంట్ జనరల్ శ్రీ టి. ఎస్. దురియకోడ్ విన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

తమ కార్యాలయంలో పనిచేసే వెయ్యి మందిలోను కనీసం ఎనిమిది వందల మంది కొన్ని బస్సులు యిచ్చినట్టయితే పనికి హాజరయ్యేవారని కూడా ఆయన తెలిపారు.

# నాల్గవ ప్రణాళికలో ఎగుమతుల అభివృద్ధి

## ఏడాదికి ఏడు శాతం చొప్పున వుండడం అవసరమని శ్రీ వెంకట్రామన్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 — పరిమిత విదేశ సహాయం ప్రాతిపదికపై సంవత్సరానికి అయిదు నుంచి ఆరు శాతం అభివృద్ధితో, దేశ ఆర్థిక వ్యవస్థ నిలబడాలంటే, ప్రణాళికా కాలంలో దేశపు ఎగుమతులు కనీసం ఏడు శాతం పెరగాలని ప్రణాళికా సంఘం పరిశ్రమల సభ్యులు శ్రీ ఆర్. వెంకటరామన్ నే దిక్కడ అన్నారు.

విదేశ వ్యాపార భారత సంస్థ నాల్గవ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు;

"ఎగుమతులలో ఈ అభివృద్ధి స్థాయి సాధించకపోతే ప్రణాళికా సంఘం చిత్తుప్రతిలో తీహించబడిన అయిదు నుంచి ఆరు శాతం అభివృద్ధికన్న ఇంకా తక్కువగానే దేశపు ఆర్థికాభివృద్ధి పెరుగుదల రేటు పడిపోతుంది"

ఎగుమతులవలన వచ్చిన రాబడిలో చాలా భాగం అప్పులు తీర్చడానికే సరిపోతున్న పరిస్థితి దేశ ఆర్థికస్థితిలో వచ్చినట్టు ఆయన తెలియజేశారు.

అంతేకాకుండా మనకు కావలసిన ధోరణిలో ఇక విదేశ సహాయం లభించే సూచనలు ఖచ్చితంగా లేవని ఆయన అన్నారు.

మనకు అత్యవసరమైన దిగుమతులకు ధన వ్యయం చేయగల స్థాయికి మన ఎగుమతులను పెంచడంద్వారానే నమ్మదగిన పటిష్టమైన ప్రాతిపదికపై పథకం వేయడం కుదురుతుందని ఆయన వివరించారు.

విదేశ సహాయాలన్ని క్రమేపి తగ్గించుకుంటూ తద్వారా వ్యయంపమృద్ధతా సాధనకు చర్యలు తీసుకోవాలన్న చిత్తుప్రతిలోని అంశాలను శ్రీ వెంకటరామన్ ప్రస్తావించారు.

నాల్గవ ప్రణాళిక అయిపోయేనాటికి విదేశ సహాయం, వడ్డీ చెల్లింపు, అప్పుల తీర్మానం యాభై శాతానికి తగ్గించివేయాలని సంకల్పించబడినట్టు ఆయన తెలియజేశారు.

ఈ లక్ష్య సాధనకు దిగుమతుల రంగంలో ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు చేసుకోవడంద్వారానే కాకుండా ఎగుమతులను అభివృద్ధి చేసుకోవడంలో కూడా శక్తి వంచనలేని కృషి ద్వారానే సాధ్యమని ఆయన వక్కాణించారు.

సంప్రదాయ బద్ధమైనవేగాక తద్భిన్నమైన ఎగుమతులను విరివలోను ప్రమాణంలోను భారీగా పెంచడం ద్వారానే ఏడు శాతం అభివృద్ధిని సాధించడం సాధ్యమని ఆయన అన్నారు.

ఇప్పుడు పరిశ్రమలకు వ్యవసాయానికి ఇస్తున్న ప్రాముఖ్యతను ఎగుమతుల విషయంలో కూడా ఇవ్వాలని అందుకని దేశంలో వస్తువుల మిగులుదలకు ఎగుమతులను పెంచాలని, అవసరమైతే వస్తు వినియోగాన్ని మరింత చేసుకోవాలని ఆయన వివరించారు.

## వెనిజులా కోస్తాలో పెద్ద భూకంపం

వాషింగ్టన్, సెప్టెంబర్ 20— వెనిజులా తీరాన కారిబియన్ ప్రాంతంలో నేటి తెల్ల వారిజామున పెద్ద భూకంపం సంభవించినట్టు జాతీయ భూకంపం సమాచార కేంద్రం వెల్లడించింది.

వెనిజులా రాజధాని కారకాస్ కు తూర్పుగా సుమారు 125 మైళ్ళలో భూకంపం మొదలైనట్టు ఈ కేంద్రం ప్రకటించింది.

ఈ భూకంపంవల్ల విశేష నష్టం కలిగి వుండవచ్చునని కూడా ఆ కేంద్రం పేర్కొన్నది.

## అస్సాం అసెంబ్లీలో గందరగోళం

### 13 నిమిషాలు ముందుగా సభ వాయిదా

షిల్లాంగ్, సెప్టెంబరు 20— అస్సాం శాసనసభలో గందరగోళం ఏర్పడడంతో భోజన విరామ సమయానికి పదమూడు నిమిషాలు ముందుగా సభ వాయిదావేయబడింది.

ప్రతిపక్ష సభ్యులు లేచి నిలబడి, "కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలి" "కేంద్రోద్యోగులు జిందాబాద్" అని నినాదాలు ఇస్తూ, బల్లలపై కొట్టడం ప్రారంభించడంతో సభలో గందరగోళం ఏర్పడింది.

అంతకుముందు ఉభయ సభ్యుల ప్రసంగాలను విన్న తరువాత, స్పీకర్ శ్రీ మొహికాంతదాస్, విన్న ఇరిగిన సంఘటనలపై ప్రకటన చేయడానికి ముఖ్యమంత్రి శ్రీ బి. సి. దాలిహోకు అనుమతి ఇచ్చారు.

మాట్లాడడానికి ముఖ్యమంత్రి లేవగానే, ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాలలో లేచి నిలబడి, నినాదాలు ఇస్తూ, బల్లలపై కొట్టడం ప్రారంభించారు.

గందరగోళం మధ్య స్పీకర్ సదమూడు నిమిషాలు ముందుగానే సభను వాయిదా వేశారు.

సభ తిరిగి మధ్యాహ్నం రెండున్నర గంటలకు సమావేశమౌతుంది.

## కేంద్రోద్యోగులకు తృతీయ వేతనసంఘం

### జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ నాయకుని సూచన

మద్రాసు, సెప్టెంబరు 20— కేంద్ర ప్రభుత్వోద్యోగుల మొత్తం వేతనాల వ్యవస్థను పునర్వ్యవస్థీకరించే సమస్య పరిశీలించడానికి తృతీయ వేతనాల సంఘాన్ని నియమించడంలో కేంద్ర ప్రభుత్వం ఇంకా ఏమాత్రం ఆలస్యం చేయకూడదని జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామానుజం నే దిక్కడ సూచించారు.

లాంఛన సమ్మెలో పాల్గొనడానికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను ఆయన అభినందించారు.

## సమ్మె తర్వాత పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

ఉదయం నుంచి మామూలుగా పనిచేయడం ప్రారంభించాయి.

సమ్మె సందర్భంగా నిన్న రాజస్థాన్ మొత్తంగా 1335 మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులను అరెస్టు చేశారు.

### ఉత్తరప్రదేశ్‌లో

ఉత్తరప్రదేశ్‌లో నిన్న సమ్మె సందర్భంగా మొత్తం 585 మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులను అరెస్టు చేశారు. వీరిలో ఎక్కువ మంది రైల్వే ఉద్యోగులు.

### అస్సాంలో

గౌహతిలో నిన్న కాల్పులు జరపడం మూలంగా ఒకరు అక్కడికక్కడే చనిపోయారు. మరి పన్నెండుమంది తుపాకీ గుండ్ల మూలంగాను, లాఠీఛార్జీ మూలంగాను గాయపడ్డారు.

మరియాని ప్రాంతంలో కాల్పులు జరిగిన అనంతరం కర్ఫ్యూ విధించారు.

బాష్పవాయువు, లాఠీఛార్జీ విఫలమైనందున వాలుగు రౌండ్లు కాల్చినట్టు పోలీసు వర్గాలు తెలియజేశాయి.

దాంగియాగాన్ వద్ద కూడా పోలీసులు ప్రజలపై కాల్పులు జరిపారు. పోలీసులకు, పనివారలకు మధ్య ఘర్షణ ప్రారంభం కావడంతో కాల్పులు జరపవలసి వచ్చిందని పోలీసులు తెలియజేశారు. గాయపడిన వారిలో ఇద్దరు షేజిస్ట్రేట్స్ కూడా వున్నారు.

ప్రొద్దుపోయిన తరువాత సిద్ధంగా ఉండవలసిందిగా సైన్యాన్ని హెచ్చరించడం జరిగింది. లమ్‌డింగ్ వద్ద కూడా పోలీసులకు, కార్మికులకు మధ్య ఘర్షణలు జరిగినట్టు గౌహతికి వార్తలు అందాయి, రాష్ట్రంలోని అనేక రైల్వే ఆస్తుల రక్షణకు సైనికులను కావలా ఉంచారు.

### మైసూరులో

మైసూరు రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలన్నీ నేటి ఉదయం నుంచి మామూలుగా నడుస్తున్నట్టు నేడు బెంగుళూరులో అధికారులు తెలియజేశారు.

నిన్న మొత్తం పదముగ్గురిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. వీరిలో ఎక్కువ మంది రైల్వే ఉద్యోగులు.

### పంజాబ్‌లో

పంజాబ్, హర్యానా, కేంద్రపాలిత ప్రాంతమైన చండీఘర్‌లలో కేంద్ర ప్రభుత్వోద్యోగులందరూ నేటి ఉదయం పనులకు హాజరైనట్టు చండీఘర్ వార్త.

గత రాత్రి రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగలేదని అధికారవర్గాల్ల నేటి ఉదయం ప్రకటించారు.

నిన్న కాల్పులు జరిగిన పఠాన్‌కోటలో మామూలు పరిస్థితి ఏర్పడినట్టు అధికార వర్గాల ప్రకటించారు. ఆ కాల్పులమూలంగా నలుగురు వ్యక్తులు చనిపోయారు. 30 మందికిపైగా గాయపడ్డారు.

### మద్రాసులో

దక్షిణ రైల్వే మండలంలోని ఒలవక్కాట్ డివిజన్‌లో నేటి ఉదయం నుంచి రైళ్ళు మామూలుగా నడుస్తున్నాయి.

## ఉత్తర ప్రదేశ్‌లో సమ్మె ముగింపు

### కేంద్ర ఉద్యోగులు ఉదయంనుంచి పనులకు హాజరు

లక్నో, సెప్టెంబరు 20— కేంద్ర ప్రభుత్వోద్యోగుల లాంఛనప్రాయపు సమ్మె నేటి ఉదయం ఆరు గంటలతో ముగియడంతో ఇక్కడ ఉద్యోగులు తమ విధుల నిర్వహణకు ఉదయం షిఫ్టులకు హాజరు కావడం ప్రారంభించారు.

గత రాత్రి రాష్ట్రంలోని ఏ జిల్లాలో కూడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుతంగా గడిచిపోయింది.

అయినప్పటికీ అరెస్టుచేస్తూనే వున్నారు. గత అర్ధరాత్రి వరకు అరెస్టు చేయబడిన వారి సంఖ్య 359 నుంచి 420 వరకు వుంది.

రెండు వర్క్‌షాపులలోని పనివారు నేటి ఉదయం షిఫ్టుల నుంచి పనులలోనికి వస్తున్నారని, గత ఇరవై నాలుగు గంటలలోని వచ్చే, పోయే రైళ్ళు మామూలు వేళలకు వచ్చిపోతున్నాయని రైల్వే కంట్రోలు రూము అధికారులు నేటి ఉదయం పత్రికల వారికి తెలియజేశారు. ఉత్తర ఇండియా రైల్వే డివిజన్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినట్టు వార్తలు అందలేదని కూడా రైల్వే అధికారులు తెలియజేశారు.

తంతి, తపాలా శాఖ ఉద్యోగులందరు నేటి ఉదయం పనులకి హాజరైనట్టు తంతి, తపాల కంట్రోల్‌రూమ్ అధికారులు తెలియజేశారు.

### బొంబాయి ప్రాంతంలో

బొంబాయి. చుట్టుపట్ల ప్రాంతాలలోని తంతి తపాలా శాఖోద్యోగులు నేటి ఉదయం పనులకు హాజరైనట్టు కేంద్ర టెలిగ్రాఫ్ కార్యాలయ ప్రతినిధి తె

# పాక్షికంగా మాత్రమే విజయవంతమైన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె

## నూటికి 90 వంతులకుపైగా సిబ్బంది పనులకు హాజరు: వివిధ స్థలాలలో వివిధ సందర్భాలలో 11 మంది మృతి

### మొత్తం దేశంలో నాలుగువేల మంది అరెస్టు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19—

కేంద్ర ప్రభుత్వోద్యోగులు నేడు సమ్మె చేసిన సందర్భంగా పోలీసుల కాల్పులలోను, మరికొన్ని ఇతర సంఘటనలలోను 11 మంది వ్యక్తులు మరణించారు సమ్మె పాక్షికంగా మాత్రమే విజయవంతమైనది

దేశంలోని వివిధ ప్రాంతాలలో మొత్తం నాలుగు వేల మందిని అరెస్టు చేశారు.

పఠాన్‌కోటలో పోలీసు కాల్పులలో నలుగురు మరణించగా, బికనీర్, కాల్పులలో ముగ్గురు, అస్సాంలో కాల్పుల వల్ల ఒకరు మరణించారు జగధారివద్ద రైలు క్రింద ప్రమాదవశాత్తు పడి ఒకరు ప్రాణాలను కోల్పోయారు ఢిల్లీలో పోలీసుల లాఠీచార్జిలో ఇద్దరు మరణించారు

సమ్మెవల్ల పరిపాలనా యంత్రాంగం స్తంభించడంగాని, దేశంలో ప్రజాజీవనం అస్తవ్యస్తం కావడంగాని జరగలేదు.

రైల్వేలలోను, తంతి, తపాలా శాఖలలోను ఉద్యోగులు ఎక్కువగా సమ్మెలో పాల్గొనడం జరిగింది.

ఉద్యోగుల సమ్మె పూర్తిగా "విజయవంతమైనట్లు" ట్రేడ్ యూనియన్ నాయకులు ప్రకటించగా, ఢిల్లీలోను, ఇతర కేంద్రాలలోను ఉద్యోగులలో 90 శాతం మంది డ్యూటీకి హాజరైనట్లు ప్రభుత్వం ప్రకటించింది.

సమ్మె ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై అంతగా ప్రసరించ లేదు. ఆంధ్రప్రదేశ్, మద్రాస్, మైసూరు రాష్ట్రాలలో తంతి తపాలా సర్వీసులు, రైల్వే సర్వీసులు మామూలుగానే నడిచాయి. అయితే ఉత్తర భారతదేశంలో మాత్రం రైళ్ళ రాకపోకలకు తీవ్రంగా అంతరాయం కలిగింది.

### మొత్తం దేశంలో 4000 మంది అరెస్టు

నేడు సమ్మె సందర్భంగా మొత్తం [illegible] అరెస్టు [illegible] ఢిల్లీలో [illegible] సమ్మె [illegible] విజ్ఞప్తి చేశారు.

సమ్మె సందర్భంగా అరెస్టు చేయబడిన వారి సందర్భపై వెంటనే విడుదల చేయాలని, వారిపై ఎట్టి శిక్షను విధించరాదని కేంద్ర ప్రభుత్వానికి సలహా నివ్వవలసిందిగా శ్రీ నాథ్‌పాయ్ విజ్ఞప్తిచేశారు.

### మధ్యప్రదేశ్‌లో పోలీస్ కాల్పులు

#### ముగ్గురికి గాయాలు

భోపాల్, సెప్టెంబర్ 19—బిలాస్‌పూర్, కట్ని సెక్షన్‌లో కాట్నా రైల్వే స్టేషన్ వద్ద ఉద్రిక్తమైన జనసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు నేడు కాల్పులు జరిపారు

సమ్మె చేస్తున్న ఉద్యోగులు ఒక రైలును ఆపి, ఇంజన్‌లోని కొలిమిలోనికి ఒక కానిస్టేబుల్‌ను విసరివేయడానికి ప్రయత్నించిన సందర్భంగా పోలీసులు కాల్పులు జరపడం జరిగింది.

ఈ కాల్పులలో ముగ్గురు గాయపడినట్లు కొరి వార్తలు తెలుపుతున్నవి. అదుగుడు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

### కేంద్రం చర్యకు శ్రీ నిజలింగప్ప సమర్థన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19—కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను ఎదుర్కొనడానికి కేంద్ర ప్రభుత్వం గైకొన్న చర్యలను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు సమర్థించారు.

కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్సులు జారీ చేయడం సమర్థనీయమేనని ఆయన అన్నారు.

నేడు సమ్మె సందర్భంగా పోలీసుల కాల్పులు జరిపిన సంఘటనల విషయమై ప్రస్తావించి "అట్టి సంఘటనలు జరగడం మిక్కిలి దురదృష్టకరం" అని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

### 'ఆర్డినెన్సులను ఉపసంహరించాలి'

#### రాష్ట్రపతికి శ్రీ నాథ్‌పాయ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19— పార్ [illegible] సమ్మె [illegible] ఉపసంహరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

సమ్మె సందర్భంగా అరెస్టు చేయబడిన వారి సందర్భపై వెంటనే విడుదల చేయాలని, వారిపై ఎట్టి శిక్షను విధించరాదని కేంద్ర ప్రభుత్వానికి సలహా నివ్వవలసిందిగా శ్రీ నాథ్‌పాయ్ విజ్ఞప్తిచేశారు.

### మధ్యప్రదేశ్‌లో పోలీస్ కాల్పులు

#### ముగ్గురికి గాయాలు

భోపాల్, సెప్టెంబర్ 19—బిలాస్‌పూర్, కట్ని సెక్షన్‌లో కాట్నా రైల్వే స్టేషన్ వద్ద ఉద్రిక్తమైన జనసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు నేడు కాల్పులు జరిపారు

సమ్మె చేస్తున్న ఉద్యోగులు ఒక రైలును ఆపి, ఇంజన్‌లోని కొలిమిలోనికి ఒక కానిస్టేబుల్‌ను విసరివేయడానికి ప్రయత్నించిన సందర్భంగా పోలీసులు కాల్పులు జరపడం జరిగింది.

ఈ కాల్పులలో ముగ్గురు గాయపడినట్లు కొరి వార్తలు తెలుపుతున్నవి. అదుగుడు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

మొత్తం దేశంలో నాలుగువేల మంది అరెస్టు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19—

కేంద్ర ప్రభుత్వోద్యోగులు నేడు సమ్మె చేసిన సందర్భంగా పోలీసుల కాల్పులలోను, మరికొన్ని ఇతర సంఘటనలలోను 11 మంది వ్యక్తులు మరణించారు సమ్మె పాక్షికంగా మాత్రమే విజయవంతమైనది

దేశంలోని వివిధ ప్రాంతాలలో మొత్తం నాలుగు వేల మందిని అరెస్టు చేశారు.

పఠాన్‌కోటలో పోలీసు కాల్పులలో నలుగురు మరణించగా, బికనీర్, కాల్పులలో ముగ్గురు, అస్సాంలో కాల్పుల వల్ల ఒకరు మరణించారు జగధారివద్ద రైలు క్రింద ప్రమాదవశాత్తు పడి ఒకరు ప్రాణాలను కోల్పోయారు ఢిల్లీలో పోలీసుల లాఠీచార్జిలో ఇద్దరు మరణించారు

సమ్మెవల్ల పరిపాలనా యంత్రాంగం స్తంభించడంగాని, దేశంలో ప్రజాజీవనం అస్తవ్యస్తం కావడంగాని జరగలేదు.

రైల్వేలలోను, తంతి, తపాలా శాఖలలోను ఉద్యోగులు ఎక్కువగా సమ్మెలో పాల్గొనడం జరిగింది.

ఉద్యోగుల సమ్మె పూర్తిగా "విజయవంతమైనట్లు" ట్రేడ్ యూనియన్ నాయకులు ప్రకటించగా, ఢిల్లీలోను, ఇతర కేంద్రాలలోను ఉద్యోగులలో 90 శాతం మంది డ్యూటీకి హాజరైనట్లు ప్రభుత్వం ప్రకటించింది.

సమ్మె ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై అంతగా ప్రసరించ లేదు. ఆంధ్రప్రదేశ్, మద్రాస్, మైసూరు రాష్ట్రాలలో తంతి తపాలా సర్వీసులు, రైల్వే సర్వీసులు మామూలుగానే నడిచాయి. అయితే ఉత్తర భారతదేశంలో మాత్రం రైళ్ళ రాకపోకలకు తీవ్రంగా అంతరాయం కలిగింది.

### మొత్తం దేశంలో 4000 మంది అరెస్టు

నేడు సమ్మె సందర్భంగా మొత్తం [illegible] అరెస్టు [illegible] ఢిల్లీలో [illegible] గాయపడ్డారు. [illegible] మూడు తంతి పని [illegible] రాజస్థాన్‌లో 607, ఉత్తరప్రదేశ్‌లో [illegible], బీహార్ 100, ఆంధ్రప్రదేశ్‌లో 76, పశ్చిమ బెంగాల్‌లో 72 అరెస్టులు జరిగాయి. మద్రాసు, బొంబాయిలలో కూడా కొంతమందిని అరెస్టు చేయడం జరిగింది.

### పోలీసు కాల్పులు

పఠాన్‌కోట (పంజాబ్), బికనీర్ (రాజస్థాన్), గౌహతి (అస్సాం), కాట్నా (మధ్యప్రదేశ్)లలో పోలీసుల కాల్పులు జరిగాయి.

పఠాన్‌కోట కాల్పులలో నలుగురు మరణించగా 48 మంది గాయపడ్డారు.

బికనీర్ కాల్పులలో ముగ్గురు మరణించగా 12 మంది గాయపడ్డారు.

గౌహతిలో 40 మంది, కాట్నాలో ముగ్గురు గాయపడ్డారు.

జగధారి (పంజాబ్)లో ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు రైలు క్రిందపడి మరణించారు.

ఢిల్లీలో లాఠీచార్జి వల్ల ఇద్దరు మరణించారు.

మొత్తం దేశంలో తంతితపాలా సర్వీసులకు తీవ్రంగా అవరోధం కలిగింది. నేటి సమ్మె పాక్షికంగా మాత్రమే విజయవంతమైనట్లు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అందిన వార్తలు తెలుపుతున్నవి.

### పఠాన్‌కోటలో పోలీసు కాల్పులపై మేజిస్ట్రేటు విచారణ

చండీఘర్, సెప్టెంబర్ 19—పఠాన్‌కోటలో నేడు పోలీసులు కాల్పులు జరిపిన పలితంగా నలుగురు మరణించిన సంఘటనపై మేజిస్ట్రేట్ దర్యాప్తు జరపగలరని పంజాబ్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

### ఢిల్లీలో లాఠీచార్జి: ఇద్దరి మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19—ఇక్కడ నేటి మధ్యాహ్నం ఇంద్రప్రస్థ ఎస్టేట్‌లోని సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ శాఖ ఆఫీసుల లోపల పోలీసులు లాఠీచార్జి చేయగా ఇద్దరు [illegible] మూడు తంతల మంది గాయపడ్డారు. [illegible] పబ్లిక్ వర్క్స్ శాఖ భవనం కిటికీలపైకి ఎక్కి, లాఠీలను ఉపయోగించి గుంపును చెదరగొట్టడానికి పోలీసులు రెండుసార్లు బాష్పవాయు ప్రయోగం చేశారు.

### అస్సాంలో కాల్పులు: ఒకని మృతి

షిల్లాంగ్, సెప్టెంబర్ 19— ఎగువ అస్సాంలోని మరియాని రైల్వేస్టేషన్ వద్ద సమ్మె చేస్తున్న రైల్వే ఉద్యోగులపై నేడు పోలీసులు కాల్పులు జరపగా ఒక వ్యక్తి మరణించారు.

### కలకత్తాలో బాష్పవాయుప్రయోగం

కలకత్తా, సెప్టెంబర్ 19— నేటి మధ్యాహ్నం దర్మతల్లాపీఠిలో ఒక ట్రామ్ కాపుకు నిప్పుపెట్టి పోలీసులపై రాళ్ళు రువ్వడం ప్రారంభించిన అల్లరిమూకను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

అయితే ట్రామ్ కాపుకు ఎట్టి నష్టం జరగక ముందే నిప్పును ఆర్పివేయడం జరిగింది.

### ఉద్యోగుల సమ్మె "విజయవంతం"

#### ట్రేడ్ యూనియన్ నాయకుల ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19— సమ్మె పాక్షికంగా మాత్రమే జరిగినట్లు ప్రభుత్వం ప్రకటించగా సమ్మె "విజయవంతమైనట్లు వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు.

దేశంలోని వివిధ ప్రాంతాలు సమ్మె జేస్తున్న ఉద్యోగులపై ప్రభుత్వం తన హింసను తీసుకు వారు తీవ్రంగా విమర్శించారు. నిరాకరణారహితంగా ఉద్యోగులపై లాఠీచార్జి చేయడం, బాష్పవాయువును ప్రయోగించడం, కాల్పులు జరపడం మున్నగు తర్యంవల్ల వారు తీవ్రంగా విచారపడ తెలిపారు.

సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులపై ఎట్టి చర్య గైకొనరాదని విజ్ఞప్తి చేస్తూ ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. డాంగే ప్రధానికి ఒక తంతి పంపారు.

ప్రభుత్వం పైభరిని [illegible] ఎ. ఐ. ఎస్. ఎ. సి. కమ్యూనిస్టులు [illegible] విమర్శించారు.

"ఆలియన్ పార్టీ [illegible] పునరావృత్తమైనట్లు జనసంఘ్ [illegible] శ్రీ ఎమ్. ఎల్. సోంతీ [illegible]

### పీటర్ ఆల్వారిస్ విడుదల

బొంబాయి, [illegible] 19— [illegible]

### జనరల్ అసెంబ్లీకి భారత ప్రతినిధివర్గం

#### శ్రీ భగత్ అధ్యక్షుడుగా పేర్లు ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19—సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనే భారత ప్రతినిధివర్గానికి విదేశాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. ఆర్. భగత్ నాయకత్వం వహిస్తారని నే దిక్కడ అధికారికంగా ప్రకటించారు.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీ భగత్ కాక నలుగురు సభ్యులు, అయిదుగురు ప్రత్యామ్నాయ ప్రతినిధులు వుంటారు.

ఈ ప్రతినిధివర్గానికి అధ్యక్షుడు శ్రీ భగత్ కాగా, ఉపాధ్యక్షుడు సమితిలోని భారత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి.

ప్రతినిధివర్గం సభ్యులు శ్రీ వి. ఆర్. భగత్, జి. పార్థసారథి, శ్రీ ఎం. ఎ. హుస్సేన్ (బెర్న్‌లో భారత రాయబారి) విదేశాంగ శాఖ సహాయ కార్యదర్శి డాక్టర్ కె. కృష్ణారావు. మరొక పేరును ఆ తర్వాత ప్రకటిస్తారు.

ప్రత్యామ్నాయ ప్రతినిధులు: శ్రీ శాంతిలాల్ కొఠారి, మిస్ మేరీనాయుడు, కె. ఆర్. గణేశ్, టి. హెచ్. సోనేవాలా(ఎం.పి.)లు.

ప్రత్యేక సలహాదారులు: విదేశాంగ శాఖలో జాయింట్ సెక్రటరీ శ్రీ ఆర్. జైపాల్, ఢిల్లీ యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ విద్యాప్రకాశ్ దత్. రుడాల్ఫ్‌గ్యాన్ దిమేలో.

### చెక్ విదేశాంగమంత్రి హజాక్ రాజీనామా

వియన్నా, సెప్టెంబర్ 19— చెకోస్లొవాకియా విదేశాంగమంత్రి జిరిహజాక్ తన పదవికి రాజీనామా చేసినట్లు చెక్ వార్తా సంస్థ "సెటెకా" నేడు ప్రకటించింది.

తన పదవికి రాజీనామా ప్రెసిడెంట్ స్వొబోడాకు పంపారని ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

విదేశాంగమంత్రి విధులను స్వీకరించవలసిందిగా ప్రెసిడెంట్ స్వొబోడా నేడు ప్రధాని ఆల్డ్రిచ్ సెర్నిక్‌ను కోరారు.

### కచ్ అవార్డు అమలుకు ఒప్పందం

#### ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధుల సంతకాలు

రావల్పిండి, సెప్టెంబర్ 19— కచ్ అవార్డును అమలు జరపడంపై వారం రోజుల చర్చల అనంతరం ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధులు నేడొక ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం [illegible] చర్చలు [illegible] ఆదేశాలు [illegible] వెలువడేటున్నది.

### గోదావరి నీటిమట్టం పెరుగుదల

రాజమండ్రి, సెప్టెంబర్ 19— గోదావరి నీటిమట్టం త్వరితగతిన పెరుగుతున్నది.

రైల్వే బ్రిడ్జివద్ద 51.5 అడుగులు వుండగా ధవళేశ్వరం అనకట్ట నీటి మట్టం [illegible] అడుగులు వున్నది. నిన్నటి నుంచి [illegible]

# గత ఏడాదిలో ఇండియా ఎగుమతుల అభివృద్ధి

## రిజర్వు బ్యాంకి నివేదికలో వెల్లడి

బొంబాయి, సెప్టెంబర్, 19—

గత అక్టోబర్ నాటికల్లా సప్లయిలు, ధరల పరిస్థితి, ఎగుమతులు గణనీయంగా అభివృద్ధి చెందడం, 1967-68 కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థలో గమనార్హమైన దశ అని, 1967-68 సంవత్సరానికి కరెన్సీ, ఆర్థిక వ్యవహారాలపై రిజర్వు బ్యాంకి ప్రకటించిన నివేదికలో వివరించారు.

రిజర్వు బ్యాంకి నివేదికను నేడు విడుదల చేశారు.

ఆ సంవత్సర కాలంలో ధరల పెరుగుదల నిలిచిపోవడమే కాకుండా తగ్గుముఖం పట్టినట్లు ఆ నివేదిక తెలుపుతున్నది.

"1967-68 కాలానికి సంబంధించి ఆర్థిక వ్యవస్థలో రెండు గమనార్హమైన దశలున్నవని నివేదిక వివరించారు.

1967 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ వరకు మొదటి దశ అని, అక్టోబర్ నుంచి తక్కిన కాలానికి రెండవ దశ అని ఆ నివేదికలో వివరించారు.

### "నెమ్మదిగా పని"

#### బొంబాయిలో టెలిగ్రాఫిస్టుల కార్యక్రమం

బొంబాయి, సెప్టెంబర్ 20—నగరంలోని కేంద్ర టెలిగ్రాఫ్ కార్యాలయంలోని టెలిగ్రాఫిస్టులు "నెమ్మదిగాపని" పద్ధతులను నేటి ఉదయం అరుగంటసేపు ప్రారంభించారు. ఇతర ప్రాంతాలలోకూడా టెలిగ్రాఫిస్టులు "నెమ్మదిగా పని" పద్ధతిని అనుసరిస్తున్నట్టు వర్తమానం అందింది పశ్చిమ రాష్ట్ర పబ్లిక్ పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ ఎస్.ఆర్. కృష్ణమూర్తి తెలియజేశారు.

నిన్న సమ్మె చేసినవారిపై తర్యతీసుకున్నందుకు ప్రతీకారంగా వారు ఆ విధానం అవలంబిస్తున్నారని కాని భావిస్తున్నట్టు అయన చెప్పారు.

సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్టు ఉద్యోగులను పదవిలో నుంచి తీసివేయవలసిందని మూడవలు ఇవ్వనట్టు కూడా ఆయన చెప్పారు.

నగరంలోని మిగిలిన అన్ని కేంద్ర కార్యాలయాలలోను నేటి ఉదయం నుంచి పని మామూలుగానే జరుగుతున్నది.

జరగబోతున్న నిరాహార దీక్ష సాగిస్తున్న శ్రీ ఎస్. ఎం. జోషి, నిరసన దీక్ష విరమించవలసిందిగా పి. ఎస్. పి. కేంద్ర కార్యవర్గం విజ్ఞప్తిచేసింది.

### శ్రీ ఎస్. ఎమ్. జోషి చే నిరాహారదీక్ష కొనసాగింపు

పూణా, సెప్టెంబర్ 19— కేంద్రం పనిచేస్తున్న వైఖరికి నిరసనగా సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ ఎస్. ఎమ్. జోషి నేడు పూణాలోని కూడా తమ నిరాహారదీక్షను కొనసాగించారు.

జరగబోతున్న నిరాహార దీక్ష సాగిస్తున్న శ్రీ ఎస్. ఎం. జోషిని, నిరసన దీక్ష విరమించవలసిందిగా పి. ఎస్. పి. కేంద్ర కార్యవర్గం విజ్ఞప్తిచేసింది.

# ఉద్యోగుల సమస్యలు

## సహృద్భావంతోను, సదవగాహనతోను పరిశీలించగలమని శ్రీ చావన్ హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19—

ఉద్యోగుల సమస్యలను సహృద్భావంతోను, సదవగాహనతోను ప్రభుత్వం పరిశీలించగలదని కేంద్ర హోంమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు కేంద్ర ప్రభుత్వోద్యోగులకు హామీనిచ్చారు

నేటి సాయంత్రం ఒక ప్రకటన చేస్తూ శ్రీ చావన్ పై హామీ నివ్వడం జరిగింది. కర్తవ్య నిర్వహణలో నిబ్బంది చూపిన శ్రద్ధనట్లు శ్రీ చావన్ పూర్వం వెలిబుచ్చారు.

నేడు సమ్మె సందర్భంగా జరిగిన సంఘటనలను కేంద్ర మంత్రివర్గం అంతరంగిక వ్యవహారాల సంఘం సమీక్షించిన విషయ, శ్రీ చావన్ ఈ ప్రకటనను జారీ చేశారు.

శ్రీ చావన్ తమ ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు.

"ఉద్యోగుల ప్రధాన కోర్కెల పట్లపై ప్రభుత్వం గైకొన్న నిర్ణయాన్ని వివరిస్తూ ఈ నెల నాలుగవ తేదీన ఒక ప్రకటన చేయడం జరిగింది. ఏ సమయంలోనైనా కొన్ని ఉద్యోగుల ప్రతినిధులతో తర్చలకు ప్రభుత్వం సంసిద్ధంగా వున్నట్టు తెలియజేశాము. సమ్మెకు పూర్వమేముందు దేశ ప్రయోజనాల దృష్ట్యా, తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించవలసిందిగా కూడా ఉద్యోగులకు విజ్ఞప్తి చేశాము.

"మేము చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని అనేక యూనియన్లు సమ్మె నోటీసులను ఉపసంహరించుకోవడం మిక్కిలి హర్షదాయకమైన విషయం, నేడు ఉద్యోగులలో అధికభాగం పనికి హాజరుకావడం కూడా ముదావహం.

"దేశంలో అనేక ప్రాంతాలలోని ఉద్యోగులలో అధికభాగం మామూలుగా డ్యూటీకి హాజరయ్యారు. ఇందుకు ఉద్యోగులను అభినందిస్తున్నాము."

"వారి సమస్యలను సహృద్భావంతోను, సదవగాహనతోను ప్రభుత్వం పరిశీలించగలదని హామీనిస్తున్నాను."

### శ్రీ ఎస్. ఎమ్. జోషి చే నిరాహారదీక్ష కొనసాగింపు

పూణా, సెప్టెంబర్ 19— కేంద్రం పనిచేస్తున్న వైఖరికి నిరసనగా సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ ఎస్. ఎమ్. జోషి నేడు పూణాలోని కూడా తమ నిరాహారదీక్షను కొనసాగించారు.

### ఉద్యోగుల సమ్మె "విజయవంతం"

#### ట్రేడ్ యూనియన్ నాయకుల ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19— సమ్మె పాక్షికంగా మాత్రమే జరిగినట్టు ప్రభుత్వం ప్రకటించగా సమ్మె "విజయవంతమైనట్టు వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు.

దేశంలోని వివిధ ప్రాంతాలు సమ్మె జేస్తున్న ఉద్యోగులపై ప్రభుత్వం తన హింసను తీసుకు వారు తీవ్రంగా విమర్శించారు. నిరాకరణారహితంగా ఉద్యోగులపై లాఠీచార్జి చేయడం, బాష్పవాయువును ప్రయోగించడం, కాల్పులు జరపడం మున్నగు తర్యంవల్ల వారు తీవ్రంగా విచారపడ తెలిపారు.

సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులపై ఎట్టి తర్య గైకొనరాదని విజ్ఞప్తి చేస్తూ ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. డాంగే ప్రధానికి ఒక తంతి పంపారు.

ప్రభుత్వం పైభరిని [illegible] ఎ. ఐ. ఎస్. ఎ. సి. కమ్యూనిస్టులు [illegible] విమర్శించారు.

"ఆలియన్ పార్టీ [illegible] పునరావృత్తమైనట్టు జనసంఘ్ [illegible] శ్రీ ఎమ్. ఎల్. సోంతీ [illegible]

# గత ఏడాదిలో ఇండియా ఎగుమతుల అభివృద్ధి

## రిజర్వు బ్యాంకి నివేదికలో వెల్లడి

బొంబాయి, సెప్టెంబర్, 19—

గత అక్టోబర్ నాటికల్లా సప్లయిలు, ధరల పరిస్థితి, ఎగుమతులు గణనీయంగా అభివృద్ధి చెందడం, 1967-68 కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థలో గమనార్హమైన దశ అని, 1967-68 సంవత్సరానికి కరెన్సీ, ఆర్థిక వ్యవహారాలపై రిజర్వు బ్యాంకి ప్రకటించిన నివేదికలో వివరించారు.

రిజర్వు బ్యాంకి నివేదికను నేడు విడుదల చేశారు.

ఆ సంవత్సర కాలంలో ధరల పెరుగుదల నిలిచిపోవడమే కాకుండా తగ్గుముఖం పట్టినట్టు ఆ నివేదిక తెలుపుతున్నది.

"1967-68 కాలానికి సంబంధించి ఆర్థిక వ్యవస్థలో రెండు గమనార్హమైన దశలున్నవని నివేదిక వివరించారు.

1967 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ వరకు మొదటి దశ అని, అక్టోబర్ నుంచి తక్కిన కాలానికి రెండవ దశ అని ఆ నివేదికలో వివరించారు.

### శ్రీ వాసవదాకు శ్రీ చావన్ అభినందనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20— జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు. దాని అనుబంధసంస్థలు సమ్మె సమయంలో నిర్మాణయుతంగాను, బాధ్యతతోను వ్యవహరించినందుకు అభినందిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ వై.బి. చావన్ నిన్న జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్.ఆర్. వాసవదాకు సందేశం పంపించారు.

సహృద్భావంతోను, సదవగాహనతోను ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని ఆ సందేశంలో ఆయన హామీయిచ్చారు.

### శ్రీ పూనచా అభినందనలు

కాంతియుతంగా వుంది. రైల్వే సర్వీసులు సక్రమంగా నడవడంలో లోక్సభ సందుకు రైల్వే పనివారలకు రైల్వే శాఖ మంత్రి శ్రీ పి. ఎం. పూనచ అభినందనలు తెలియజేశారు.

### ఆంధ్రాలో బాష్పవాయు ప్రయోగం

కలకత్తా, సెప్టెంబర్ 19 — అగ్నేయ రైల్వేలో పురూలియా సమీపంలోని ఆంధ్ర వద్ద నేటి ఉదయం రైళ్ళ రాకపోకలను అడ్డగించడానికి యత్నించిన ఉద్రిక్తతైన సదర్భకులను చెదరగొట్టడానికి పోలీసులు రెండు పర్యాయాలు బాష్పవాయువును ప్రయోగించారు.

అంతకు ముందుగా పోలీసులు లాఠీచార్జి కూడా చేశారు.

ఆంధ్రజ్యోతి సెప్టెంబర్ 21, శనివారం 3 వ పేజీ

# మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో ముఖ్యమైన మార్పులు సంభవం

## శ్రీ సింగ్ సలహాఇస్తే ముఖ్యమంత్రి పదవిని రాజా నరేష్‌చంద్ర స్వీకరించవచ్చునట

### పార్టీలనుంచి చీలికలదృష్ట్యా మంత్రివర్గాన్ని విస్తరింపజేయవచ్చునని శ్రీమతి సిందియా ప్రకటన

భోపాల్, సెప్టెంబర్ 20—

మధ్యప్రదేశ్‌లో ఇటీవల కాంగ్రెసు నుంచి విడిపోయి, పాలక పక్షమైన సంయుక్త విధాయక్‌దళ్‌లో చేరినసారంగర్ రాజా నరేష్ చంద్రసింగ్ రాష్ట్ర ప్రభుత్వ నాయకత్వాన్ని స్వీరించాలని ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ్ సింగ్ సలహా నిచ్చిన పక్షంలో అందుకు ఆయన ఆమోదయోగ్యుడు కాగలడని దళ్ నాయకురాలు శ్రీమతి విజయరాజె సింధియా నేడు ప్రకటించారు.

శ్రీమతి సిందియాను పత్రికా విలేకరుల గోష్ఠిలో శ్రీసింగ్ స్థానాన్ని రాజానరేష్‌చంద్ర స్వీకరించవచ్చునన్న వార్తలపై అభిప్రాయాన్ని తెలపాలని కోరగా ఆమె ఇట్టి ప్రకటన చేశారు.

ఏమైనప్పటికీ ఈ సమస్యను పూర్తిగా ముఖ్యమంత్రి నిర్ణయానికి విడిచిపెట్టడం జరిగింది, అయినప్పటికీ తనకు పూర్తి విశ్వాసం కలదని శ్రీమతి సిందియా ఉద్ఘాటించారు.

సారంగర్ రాజా పార్టీ నుంచి విడిపోవడానికి ముందు ముఖ్యమంత్రి శ్రీ సింగ్ తన రాజీనామా లేఖను ఆయనకు ఒక హామీగా సమర్పించినట్టు వెలువడిన వార్తల గురించి తనకుతెలియదని శ్రీమతి సిందియా అన్నారు.

కాంగ్రెసు నుంచి చీలిపోవడానికిముందు సారంగర్ రాజాకు కొన్ని "వాగ్దానాలు" చేశారనడం కూడా నిజంకాదని ఆమెఖండించారు.

పార్టీ మార్పిడి హెచ్చుగా వున్నదృష్ట్యా రాష్ట్ర మంత్రివర్గాన్ని విస్తరించడానికి "తగు అవకాశాలు" కలవని చెబుతూ, "పార్టీ మార్పిడి కొత్తమంత్రివర్గం"అన్నదే తమ విధానమని శ్రీమతి సిందియా పేర్కొన్నారు.

సంయుక్త విధాయక్ దళ్‌లో ప్రధానభాగస్వామిగా వున్న జనసంఘం మంత్రివర్గాన్ని [illegible] ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మంత్రివర్గాన్ని విస్తరింపచేసే ప్రతిపాదనను జనసంఘం అంగీకరించినట్టు ఆమె తెలియజేశారు.

ప్రస్తుతం రాష్ట్రంలో పెద్ద దుమారానికి కారణమైన చావల కొనుగోలు వ్యవహారంలో విద్యామంత్రి శ్రీధరంపాల్ సింగ్ గుప్తాకు సంబంధంలేదని, ముఖ్యమంత్రి కూడా ఈ అభిప్రాయంలో ఏకీభవించినట్టు ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీమతి సిందియా తెలియజేశారు.

### రష్యా కొత్త రోదసీ విజయం

#### చంద్రమండలం నౌకను తిరిగి భూమిమీద దింపుతున్నట్టు వెల్లడి

లండన్, సెప్టెంబర్ 20— రష్యా ప్రయోగించిన రోదసీ నౌక చంద్రమండలాన్ని చుట్టిన తర్వాత తిరిగి భూమిమీదకు వస్తున్నట్టు జోడ్రెల్ బ్యాంకి పరిశోధనాలయం డైరెక్టర్ సర్ బెర్నార్డ్ లొవెల్ నిన్న తెలియజేశారు.

ఇది రోదసీ పరిశోధనలో సాధించిన అద్భుత విజయం కాగలదని ఆయన అన్నారు.

రష్యన్ రోదసీనౌక "సోండే-5" నుంచి అందిన రేడియో సంకేతాలను బట్టి అది భూమి ని సమీపించినట్టు స్పష్టంగా తేలుతున్నదని సర్ బెర్నార్డు చెప్పారు.

రష్యన్ భాషలో అంకెలను వెల్లడిస్తున్న సంకేతాలను జోడ్రెల్ బ్యాంకి పేకరిస్తున్నట్టు అయన తెలియజేశారు.

మానవులిలో రోదసీనౌకను [illegible] భవాన్ని గడిందడానికి [illegible] ఈ పద్ధతిని అవలంబిస్తున్నారన్న అభిప్రాయాన్ని సర్ బెర్నార్డు వ్యక్తం చేశారు.

కాగా, సోవియెట్ రోదసీ నౌక "సోండే-5" చంద్రమండలం చుట్టూ తిరిగిన పిమ్మట భూమి మీదకు వస్తున్నదన్న సర్ బెర్నార్డ్ ప్రకటనను మొన్న సోవియెట్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకడు ఖండించాడు.

సర్ బెర్నార్డ్ ప్రకటన వాస్తవాన్ని ప్రతిబింబించడం లేదని మాత్రమే ఆయన అన్నారు. అది ఏ విధంగా వాస్తవానికి విరుద్ధంగా వున్నదో ఆయన వివరించలేదు.

రోదసీ నౌక నుంచి కొత్తగా సంకేతాలు రావడాన్ని బట్టి, రష్యన్‌లు మరొక అద్వితీయమైన రోదసీ విజయాన్ని సాధించినట్టు అర్థమౌతున్నది.

జోడ్రెల్ బ్యాంకి ఇంతకు పూర్వం సేకరించిన రేడియో సంకేతాల కంటె కొత్తగా అందినవి చాలా స్పష్టంగా వున్నాయని సర్ బెర్నార్డ్ అన్నారు.

### పూర్వపు వృత్తికి దరఖాస్తు చేసిన మాజీ మంత్రి

బైటూ, సెప్టెంబర్ 20— విడిపిస్లు వ్రాసి జీవించే ఒక వ్యక్తి గిల్ మంత్రివర్గంలో మంత్రి అయ్యాడు. పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన విధించిన దృష్ట్యా ఆ మంత

# రష్యా సహకారంతో పొరుగు దేశాలలో పరిశ్రమల స్థాపన

## కేంద్ర ప్రభుత్వం నిర్ణయంపట్ల 11 మంది పార్లమెంటు సభ్యుల వ్యతిరేకత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20—

పాకిస్తాన్‌లో సహా ఆసియాలోని పొరుగు దేశాలలో సోవియెట్ యూనియన్ సహకారంతో భారీ పరిశ్రమలను నెలకొల్పడానికి భారత ప్రభుత్వం అంగీకరించినట్టు వచ్చిన వార్తపై స్వతంత్రపార్టీ, జనసంఘం, ప్రజాసోషలిస్టు పార్టీలకు చెందిన పదకొండు మంది పార్లమెంటు సభ్యులు తమ తీవ్ర అభ్యంతరాన్ని తెలియజేశారు.

ప్రధానమంత్రికి వ్రాసిన లేఖలో, "ఈ విషయంపై ప్రభుత్వం తిరిగి పరిశీలించి, ఆలస్యం కాకముందే, వెనక్కుతగ్గే చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించాలని" వారు కోరారు.

ఆ లేఖపై సంతకం చేసినవారిలో శ్రీ దియాభాయ్ పటేల్, శ్రీ హేమ్‌బారువా, శ్రీ ఎం. ఎల్. సోంధీలు కూడా ఉన్నారు.

సాంకేతిక ఓపుణల కొరత, నిధులకొరతతో ఉన్న భారతదేశం, ఇంకొక దేశంతో కలసి మూడో దేశంలో పరిశ్రమలు నెలకొల్పడానికి సిద్ధంకావడం తమ ఊహకందని విషయమని వారు ఆ లేఖలో తెలియజేశారు.

ప్రభుత్వ నిర్ణయం ఆశ్చర్యం కలిగించడమే కాకుండా మొత్తం దేశానికి దిగ్భ్రాంతి కలిగించిందనికూడా వారు తెలియజేశారు.

భారతదేశంకంటే పారిశ్రామికంగా బాగా అభివృద్ధిచెందిన, ఆర్థిక పరిస్థితి భారత దేశంకా పోల్చినప్పుడు మరింత స్థిరంగా ఉన్న పాకిస్తాన్‌లో ఉక్కుమిల్లులు, ఇతర పరిశ్రమలు స్థాపించడంలో తొడ్పడతాయని చెప్పడం తమకు ఆశ్చర్యకరంగా ఉందని కూడా వారు వివరించారు.

ఇందుమూలంగా పాకిస్తాన్‌లోను, ఇతర పొరుగుదేశాలలోను తమ ప్రయోజనాల కొరకు రష్యా చేస్తున్న ప్రయత్నాలకు తొడ్పడతామేనని వారు చెప్పారు.

రష్యాలో వ్యాపారం ప్రారంభించిన తూర్పు యూరోపియన్ దేశాలు సోవియెట్ ఉపగ్రహాలుగా తయారైన విషయం వారు ఆ లేఖలో ముఖ్యమంత్రికి గుర్తు చేశారు. ఆ స్థితికి భారతదేశం దిగజారేలని ఏదీ చేయకూడదని వారు కోరారు.

## డాక్టర్ వాసుదేవ విడుదలకు ఉథాంట్ అభ్యర్థన

### దర్యాప్తు అనంతరం ప్రకటన చేస్తామని క్యూబన్ అధికారుల సమాధానం

న్యూయార్క్, సెప్టెంబరు 20— క్యూబాతో నిర్బంధంలోవున్న సమితి అధికారి డాక్టర్ ఆర్. ఎస్. వాసుదేవను విడుదల చేయవలసిందిగా సమితి ఉన్నతకార్యదర్శి ఉ. థాంట్ నిన్న క్యూబా రాయబారి శ్రీ సెనార్ రికార్డో అలర్‌కన్ క్యూబాను పిలిచి చెప్పినట్టు తెలుస్తున్నది.

కడచిన సోమవారం నాడు భారతీయుడైన డాక్టర్ వాసుదేవను క్యూబన్ ప్రభుత్వం అరెస్టుచేసిన సంగతి పాఠకులకు విదితమే.

సమితిలో క్యూబన్ అధికారవర్గాలు మాత్రం దర్యాప్తు అనంతరం ఒక ప్రకటన చేస్తామనిప్ప మరేమి అనలేదు.

సమితి ఆహారసంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ ఆర్టికే బోర్మా డాక్టర్ వాసుదేవ విడుదలకు ఉ థాంట్ సహాయం అర్థించారు.

"వ్యవహారమంతాచూస్తే ఆ పొర్లాటవలన జరిగినట్టు అనిపిస్తున్నది. చాలా నెలలక్రితం క్యూబన్ అధికారులు కోరిన మీదటనే ఫంగస్‌ను వారికి అందజేయడం జరిగింది. అయితే పూర్వానుమతి లేనిదే ఈ ఫంగసును క్యూబాకు తెచ్చారన్న ఆరోపణపై ఆయనను అరెస్టు చేయడం జరిగింది అని క్యూబన్ అధికారులు అంటున్నారు" అని సమితి ఆహార సంస్థ ప్రతినిధి అన్నారు.

డాక్టర్ వాసుదేవను అరెస్టు చేసినట్టు వచ్చిన వార్త సమితిలో పెద్ద గందరగోళం తెచ్చింది. సమితికి చెందిన అధికారివిగాని నిపుణునిగాని నిర్బంధించిన సందర్భం ఇదే!

సమితి అభివృద్ధి కార్యక్రమావళిపై క్యూబా సంతకం చేసింది. దాని ప్రకారం సమితి సివిల్ అధికారులకు, ప్రత్యేక సంస్థలకు చెందిన అధికారులకు ప్రత్యేక హక్కులు వున్నాయి.

ఈ సమ్మతివ్రతం ప్రకారం డాక్టర్ వాసుదేవకు దౌత్యవర్గపు హోదా లేదు. [illegible] చేస్తూ ప్రధాని దేశీయాంగ మంత్రి ప్రజాభిప్రాయాన్ని అణచివేసే విధానాలను విడనాడి రాజీధోరణిలో ఉద్యోగుల కోర్కెలను పరిశీలించగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఉద్యోగుల జీవన స్థితిగతులు మెరుగు పరచకుండ ప్రజాస్వామ్య ప్రగతి సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు.

సమితి అధికారి శ్రీ జి. పార్థసారథి దౌత్యవర్గం-పత్రికా విలేకరుల విందులో సమితి ఉన్నత కార్యదర్శితో ఈ వ్యవహారంపై చర్చించారు.



సోవియెట్ ఉప విదేశాంగ మంత్రి శ్రీ ఫిర్యూబిన్ (ప్రధానికి ఎడమ ప్రక్కన కూర్చున్నవారు) ఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధీతో సంప్రతింపులు జరిపినప్పటి చిత్రం

## పి. ఎస్. పి. తో విలీనీకరణ సమస్య

### బీహార్ ఎస్.ఎస్.పి. నాయకుడు శ్రీ భోలాప్రసాద్ సింగ్ వివరణ

పాట్నా, సెప్టెంబర్ 20— ఎస్. ఎస్. పి. పి. ఎస్. పి. ల విలీనీకరణ ప్రతిపాదనకు పి. ఎస్. పి. నాయకత్వం అడ్డంకులు కలిగిస్తున్నదని ఎస్.ఎస్.పి. జాతీయ కార్యవర్గ సభ్యుడు, బీహార్ శాసనమండలిలోని ఎస్.ఎస్.పి. పక్ష ఉపనాయకుడు శ్రీ భోలా ప్రసాద్ సింగ్ మొన్న ఆరోపించారు.

ఇక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ఎస్.ఎస్.పి.ని విచ్ఛిన్నంచేసి హానికలిగించడానికి పి.ఎస్.పి. నాయకత్వంలోని ఒకవర్గం ప్రయత్నిస్తున్నదని, కేరళలో తిరుగుబాటు ఎస్.ఎస్.పి. సభ్యులకు పి.ఎస్.పి. ఆశ్రయం ఇవ్వడం దీనికొక ఉదాహరణయని ఆయన చెప్పారు. పి. ఎస్. పి నాయకత్వంలోని గుద్దులాటలు కూడా రెండు పార్టీల విలీనీకరణకు మరొక అడ్డంకియని కూడా ఆయన అన్నారు.

రాష్ట్రంలో జరగబోయే మధ్యంతరం ఎన్నికలలో తమపార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయగల మెజారిటీ సంపాదించగలదని, కాని, కాంగ్రెసేతర బలాన్ని బలపరిచేలా ప్రధాన దృష్టితో ఐక్యసంఘటన ఏర్పాటు చేయాలని తమ పార్టీ ఆ సక్తితో ఉందని ఆయన చెప్పారు.

పి.ఎస్.పి., లోక్ తాంత్రిక్ కాంగ్రెస్ పి. కె. డి. ల విలీనీకరణ విషయంపై ఇటీవల జరిగిన చర్చలు ప్రజలను మోసం చేయడానికేనని, అది కాంగ్రెసును తోడ్పడుతుందని శ్రీ సింగ్ అన్నారు.

## మధ్యప్రదేశ్ ప్రభుత్వం పట్ల ప్రజల వ్యతిరేకత

### 4½ లక్షల సంతకాలతో గవర్నర్‌కు విజ్ఞప్తి పత్రం సమర్పణ

భోపాల్, సెప్టెంబర్ 20— సంయుక్త మోర్చా ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ ఆయుగుర్గర లక్షలమంది సంతకాలు చేసిన విజ్ఞప్తి పత్రాన్ని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభ్యులు మొన్న రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డికి సమర్పించారు.

కాంగ్రెస్ శాసన సభ్యులకు ప్రతిపక్ష నాయకుడు శ్రీ డి. పి. మిశ్రా, ఉపనాయకుడు శ్రీ ఎస్. సి. శుక్లా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ అర్. శంకర్ దయాళ్‌శర్మ నాయకత్వం వహించారు. శాసన సభాధివేశం నుంచి బయలుదేరి రాజభవన్ వద్దకు ఊరేగింపుగా వెళ్ళి విజ్ఞప్తిపత్రం సమర్పించారు.

భూమి అభివృద్ధి పన్ను, వ్యాపార పన్నుల పన్నులరద్దుతో పేద రాష్ట్ర ప్రభుత్వ చర్యలను ఆ విజ్ఞప్తిపత్రంలో తమ వ్యతిరేకతను తెలియజేశారు.

రాష్ట్రంలో పేర్చున్నకర, మత శక్తులకు ఎస్. వి. డి. ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వడంవలన, రాష్ట్రంలో నిస్పృహ వాతావరణం అలముకొంటున్నదని ప్రదేశ్ కాంగ్రెసు కమిటి పేరుమీద సమర్పించిన పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## బొంబాయి ఆస్పత్రిలో ఆరుగురు పిల్లల మృతి

### కోరింత దగ్గు మందు త్రాగిన దుష్ఫలితం

బొంబాయి, సెప్టెంబర్ 20— స్థానిక మునిసిపల్ ఆస్పత్రిలో సరఫరా చేసిన కోరింత దగ్గు మందు త్రాగడం మూలంగా ఆరుగురు పిల్లలు నిన్న ఇక్కడ చనిపోయినట్టు ఆస్పత్రి వర్గాల ద్వారా తెలిసింది. చనిపోయిన పిల్లలలో ఆరునెలల వయస్సుగల వారినుంచి ఆరు సంవత్సరాల వయస్సు గలవారి వరకూ ఉన్నారు.

ఆ మందును తొమ్మిదిమంది పిల్లలు తీసుకున్నారు. కాని ముగ్గురికి వైద్యం చేయడంమూలంగా ప్రమాదంనుంచి బయట పడ్డారు.

అన్ని కోరింత దగ్గు కేసులకు ఆస్పత్రిలో మామూలుగా ఆ మందే ఇస్తూ ఉంటారని ఆస్పత్రి వర్గాలు తెలియజేశాయి. పిల్లలంతా వైద్యం కోసం ఆస్పత్రిలో ఉంటున్న రోగులు.

ఆ మందు త్రాగిన ఒకటి లేక రెండు గంటలలోనే ఆ పిల్లలు నీలంరంగుగా మారి చనిపోయారు.

శవ పరీక్ష కోసం ఆ పిల్లల శవాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ మందును కెమికల్ పరీక్షకు పంపుతున్నారు.

## ఎగువ కృష్ణాప్రాజెక్టు

### [illegible] ప్రభుత్వానికి కేంద్రం సూచన

బెంగుళూరు, సెప్టెంబర్ 20— ప్రత్యేక కేంద్ర ప్రభుత్వం సహాయం లభించే అవకాశం లేనందున, ఇరిగేషన్ ప్రాజెక్టులనిర్మాణం విషయంలో రాష్ట్ర ఆర్థికపరిస్థితులు కేటాయించాలని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించినట్టు పై సూచన ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ నిన్న రాష్ట్ర శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

ఎగువ కృష్ణా ప్రాజెక్టుకుగాను 140 కోట్ల రూపాయలు ప్రత్యేక సహాయం చేయాలని కేంద్రప్రభుత్వాన్ని రాష్ట్రప్రభుత్వం గట్టిగా కోరుతున్నదని, కాని, కేంద్రం నుంచి ఇంతవరకు ప్రోత్సాహకరమైన సమాధానం ఏదీ రాష్ట్రప్రభుత్వానికి అందలేదని కూడా ఆయన చెప్పారు.

ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులు సమకూర్చడానికి ఇతర రంగాలలో కొంత కోత పెట్టే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు.

ఆ ప్రాజెక్టు పూర్తి అయితే, రాయచూర్, గుల్బర్గా జిల్లాలలో సుమారు పది లక్షల ఎకరాలు సాగులోకి వస్తుంది.

అయితే, ఆ ప్రాజెక్టు నిర్మాణం ఎప్పుడు పూర్తి అయ్యేది ముఖ్యమంత్రి తెలియజేయలేదు. అది నిధులు లభ్యమయ్యేదానిని బట్టి ఉంటుందన్నారు.

## పెంపకం నిషేధం

### మైసూర్ నగర అభివృద్ధి సంస్థ అధ్యక్షుని ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

మైసూరు, సెప్టెంబరు 20— నగర సౌందర్యాన్ని నాశనం చేయడానికి కారణమవుతున్న గొర్రెల పెంపకాన్ని నగరంలో నిషేధించారు.

నిన్న ఇక్కడ కర్జన్‌పార్కులో జరిగిన ఆయిదు రోజుల పూల మొక్కల పెంపకపు ప్రారంభదినాన్ని మైసూరు నగర అభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీ టి. వెంకటరమణయ్య ఈ విషయాన్ని తెలియజేశారు.

గొర్రెల పెంపకానికి నగరంలోని బాటల కిరువైపులా పెరుగుతున్న చెట్లను పథకం ప్రకారం నరికివేయడాన్ని ఆయన నిరసించారు.

ఈ ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ మాట్లాడుతూ సంవత్సరం సంవత్సరానికి విదేశ సహాయం తగ్గిస్తూన్న ఈ సందర్భంలో దేశాన్ని స్వయం సమృద్ధం చేసేందుకుగాను వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలోపురోగతిని సాధించడానికి బ్యాంకర్లకు అచ్చితమైన పాత్ర వున్నదని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ రంగంలో నీటి పారుదల వసతులను పెంచడంలోను, రైతులకు ఎరువులకు క్రిమి సంహార ఔషధాలను కొనుగోలు చేయడానికి పరపతిని ఇవ్వడానికి బ్యాంకులు సహాయం చేయగలవని శ్రీ దహ్లాజియా వివరించారు.

లఘు పరిశ్రమలకు కూడా ఎక్కువ ఉత్పత్తులు సాధించగలవన్న జాగ్రత్తతో సహాయం చేయగలవని ఆయన తెలియజేశారు.

గ్రామీణ ప్రాంతాలలో నిరుపయోగంగా వున్న రిజర్వు నిధులను ప్రయోజనాత్మక పనులకు గాను సేకరించవలసిన అవసరంపై ఆయన వత్కాణించారు.

## బ్యాంకులపై సామాజికమైనఅదుపు

### హైదరాబాద్‌లో స్టేట్ బ్యాంక్ అధ్యక్షుని వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 20— బ్యాంకులపై సామాజిక అజమాయిషీద్వారా సాధించదలచినది ఎటువంటి అజమాయిషీ కాదని, సామాజిక కేంద్రీకరణేనని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు శ్రీ వి.టి. దహ్లాజియా నిన్న ఇక్కడ అన్నారు.

ఇక్కడ "ద్యాంకర్ల క్లబ్"లో ఆయన మాట్లాడుతూ సంవత్సరం సంవత్సరానికి విదేశ సహాయం తగ్గిస్తూన్న ఈ సందర్భంలో దేశాన్ని స్వయం సమృద్ధం చేసేందుకుగాను వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలోపురోగతిని సాధించడానికి బ్యాంకర్లకు అచ్చితమైన పాత్ర వున్నదని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ రంగంలో నీటి పారుదల వసతులను పెంచడంలోను, రైతులకు ఎరువులకు క్రిమి సంహార ఔషధాలను కొనుగోలు చేయడానికి పరపతిని ఇవ్వడానికి బ్యాంకులు సహాయం చేయగలవని శ్రీ దహ్లాజియా వివరించారు.

లఘు పరిశ్రమలకు కూడా ఎక్కువ ఉత్పత్తులు సాధించగలవన్న జాగ్రత్తతో సహాయం చేయగలవని ఆయన తెలియజేశారు.

గ్రామీణ ప్రాంతాలలో నిరుపయోగంగా వున్న రిజర్వు నిధులను ప్రయోజనాత్మక పనులకు గాను సేకరించవలసిన అవసరంపై ఆయన వత్కాణించారు.

## జనసంఘంలో 300 మంది ముస్లింల చేరిక

### కాశ్మీర్‌లో

జమ్మూ, సెప్టెంబర్ 20 — ఇక్కడకు రెండువందల పదిమైళ్ళ దూరంలోవున్న పాల్ ఆక్రమిత సరిహద్దు ప్రాంతమైన పెంధార్‌లోని మూడు వందలమంది ముహమ్మదీయులు జనసంఘంలో చేరారు.

కడచిన ఆదివారంనాడు పెంధార్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో ఈ మూడు వందలమంది ముహమ్మదీయులు తమ పార్టీలో చేరాలని నిర్ణయించినట్టు ప్రకటించారని జమ్మూ-కాశ్మీర్ జనసంఘ కార్యదర్శి శ్రీ తిలక్‌రాజ్ శర్మ తెలియజేశారు.

వారు జనసంఘం నిర్మాణానికి జాతీయ విధానాలకు, పార్టీ నిధి తాలూకు పార్టీ పొంది ఇట్టి నిర్ణయం తీసుకున్నారని శ్రీ శర్మ పేర్కొన్నారు.

## నాల్గవ ప్రణాళికలో నూలు మిల్లులకు కొత్తగా లైసెన్సులు

### ఉండవని కేంద్ర మంత్రి వివరణ

బొంబాయి, సెప్టెంబర్ 20— నాల్గవ ప్రణాళిక కాలంలో నూలువడికే మిల్లులకు లైసెన్సులు కొత్తగా ఇవ్వడం వుండదని, ఇక మిల్లులపై ప్రభుత్వానికి గల అజమాయిషీ సహకార రంగంలో వున్న మిల్లులలో సమ్మిళితంవున్న స్థానాలనిబట్టి చేయడానికే వర్తిస్తుందని కేంద్ర సహకార, పరిశ్రమాభివృద్ధి మంత్రి శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి మొన్న తెలియజేశారు.

అఖిల భారత నూలు వడక మిల్లుల సమాఖ్య నాల్గవ వార్షిక సమావేశంలో ఆయన ప్రసంగించారు.

దేశంలో ప్రస్తుతం పాతమిల్లులు సంతోషస్థితిలో వున్నాయని, తన అభిప్రాయంలో ప్రస్తుతం వున్న మిల్లులు యాంత్రిక సామర్థ్యం పెంచుకుంటే, ఆ మిల్లులు సక్రమంగా పని చేయడానికిగాను. ఆర్థిక సహాయం చేయడానికి గాను ఆర్థిక సహాయం చేసే సంస్థలు ముందుకురావాలని శ్రీ గురుపాదస్వామి సూచించారు.

## టిబెటాఫర్‌లో విద్యార్థులచే బస్సు దగ్ధం

కలకత్తా, సెప్టెంబర్ 20 — టిబెటాఫర్‌లో మొన్న ఒక ప్రయివేట్ బస్సుకు నిప్పు పెట్టినందువలన త్రైవారపు గ్రామాలు తగిలాయి.

విద్యార్థులు బస్సుకు తగింపు లేట్లు అడిగారని ఇందుపై డ్రైవరు, కండక్టరుపుపర్యవసాన జరిగిందని అనంతరం విద్యార్థులు నిప్పు పెట్టారని పోలీసు సమాచారం వలన తెలుస్తున్నది.

పోలీసులు సమయానికి వచ్చి పరిస్థితిని అదుపులోనికి తెచ్చారు.

ఈ సందర్భంలో ఏడుగురు మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

## శస్త్రచికిత్సకు అపూర్వ సాధనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 — అమెరికాలోని యూటా యూనివర్సిటీకి చెందిన సర్జన్‌లు రోగి రక్తాన్ని కోల్పోకుండా శరీరాన్ని కోసి, శస్త్రచికిత్స చేయడానికి తగిన కర్తెను ఉపయోగిస్తున్నారు.

ఆ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ థియోడోర్ రేబెర్స్ ఈ కొత్త ఉపకరణాన్ని "రక్తరహితమైన కర్తె" అని అభివర్ణించారు.

దాని మొన అంగుళంలో 1/7000 వంతుతో సమానమైనంత సన్నగా వుంటుందని, అది 1800- పౌరన్ హైట్ డిగ్రీల ఉష్ణోగ్రతను కలిగివుంది, అయినా నైట్రోజ్ గ్యాసరోతో కప్పబడి వుంటుందని, దాని వేడికి శరీర విభాగంలోని లేపు ఆవిరిగా మారిపోయి, రక్తనాళాలు గడ్డకట్టుకొని పోగలవని, అప్పుడు రక్త స్రావం లేకుండా శస్త్రచికిత్స చేయవచ్చునని ఆయన వివరించారు.

## మృతులకు కోయంబత్తూరులో శ్రద్ధాంజలి

### సల్ల బ్యాడ్జీలు ధరించి గంటసేపు పని నిలుపుదల

కోయంబత్తూరు, సెప్టెంబరు 20—కేంద్ర ప్రభుత్వోద్యోగులు నిన్న సమ్మె చేసిన సందర్భంలో పోలీసు కాల్పులకు, లాఠీ చార్జీకి, బాష్పవాయువుకు గురై మరణించిన వారి పట్ల తమ సంతాపాన్ని తెలియజేస్తూ, ఇక్కడ పెలిపోసుఎక్స్ప్రెంజ్‌లో పని చేసే 150 మందికి పైగా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలను ధరించి నెటిఉదయం పదిన్నర గంటలనుంచి ఒక గంటసేపు పనులు నిలిపివేశారు.

ఈ కాలంలో డివిజనల్ ఇంజనీరు, అసిస్టెంట్ ఇంజనీరు పెలిపోసు ఎక్స్ప్రెంజ్ కార్యక్రమాన్ని నిర్వర్తించారు.

## కేంద్ర ఉద్యోగులకు సి.వి.కె. రావు ప్రశంస

కాకినాడ, సెప్టెంబర్ 20— తంతి తపాల ఉద్యోగుల సర్కిల్ సంఘాల అధ్యక్షులు శ్రీ సి. వి. కె. రావు ఉద్యోగులు సాహసోపేతంగా సమ్మె నిర్వహించినందుకు అభినందించారు.

[illegible] ప్రధాని దేశీయాంగ మంత్రి ప్రజాభిప్రాయాన్ని అణచివేసే విధానాలను విడనాడి రాజీధోరణిలో ఉద్యోగుల కోర్కెలను పరిశీలించగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఉద్యోగుల జీవన స్థితిగతులు మెరుగు పరచకుండ ప్రజాస్వామ్య ప్రగతి సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు.

## ఒంగోలులో విఫలం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, సెప్టెంబరు20— ఒక్క తంతి తపాలా శాఖలో కొందరుతప్ప మిగిలిన అందరు కేంద్రప్రభుత్వోద్యోగులు నిన్న వారి పనులకు హాజరయారు, సెంట్రల్ ఎక్సయిజు, కస్టమ్సు, రైల్వే ఉద్యోగులు, సిబ్బంది,ఆర్.ఎం.ఎస్.లలో ఎవరు సమ్మెలో పాల్గొనట్లు అధికారులుచెప్పారు. తంతి, తపాలాశాఖలో కొందరు, కొందరు ఉద్యోగులు సమ్మెలో ఒంగోలు సర్కిలులో పాల్గొన్నట్టు పోస్టల్ సూపరింటెండెంటు తెలిపారు. రైళ్ళు మామూలుగా నడిచాయి. పట్టణం ప్రశాంతంగా వున్నది. ఎట్టి అవాంఛనీయ సంఘటనలు వాటిల్లలేదు.

బస్సులలోపల్చే తపాలా సంచులు పొదలి, కనిగిరి, చీరకలూరిపేట, బాపట్ల, చీరాల సంచులు రాత్రి ఎనిమిది గంటల వరకు రానట్టు తెలుస్తున్నది.

## తాడేపల్లిగూడెంలో పాక్షికంగా సమ్మె

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 20— స్థానికంగా వున్న వివిధ కేంద్ర ప్రభుత్వోద్యోగులలో ఒక్క తంతి తపాలా శాఖ పెలిపోస్ ఎక్స్ఛేంజిలో మాత్రం గురువారం నాడు పాక్షికంగా సమ్మె జరిగినది. వీరిలో ఎక్కువగా నాలుగవ తరగతి సిబ్బంది, కొందరు పోస్టుమేన్, గుమస్తాలు ఆఫీసులో కనిపించలేదు, మిగిలినవారు ఆఫీసులో పనిచేశారు. కొందరు డ్యూటీకి రాకపోయినా పోస్టాఫీసులో ఉత్తరాలు బట్వాడా, స్టాంపులు, కార్డులు మొదలయినవాటి అమ్మకం జరిగినవి. టెలిగ్రాములు గిని మాత్రం మూసివున్నది.

తాలూకా మాజిస్ట్రేటు తహసీల్దారు శ్రీ పి. వి. సుబ్బారావు తంతి — తపాలా శాఖ వారిని పాక్షిక సమ్మె అన్నారు.

పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ బి. శంకరరావు తాడేపల్లిగూడెంలో పలానే తిరుగుతూ, కొప్పూరు, పోలవరం తాలూకాలలో తంతి-తపాలా శాఖ వారు మాత్రమే పాక్షిక సమ్మె జరిపారన్నారు.

రైలు బండ్లు అన్నీ నడవినవి. అయితే ప్రయాణీకుల సంఖ్య మాత్రం గురువారం నాడు తగ్గినట్టు తెలుస్తున్నది.

## ఆజాద్ హింద్ ప్రభుత్వరజతోత్సవాలు

ఇంఫాల్, సెప్టెంబర్, 29 — రెండవ ప్రపంచ యుద్ధకాలంలో నేతాజీ సుభాస్ చంద్రబోస్ 1943 అక్టోబర్ 21 న కోహిమాలో "ఆజాద్ హింద్ గవర్నమెంట్" రజతోత్సవాన్ని దేశవ్యాపితంగా జరపడానికి సన్నాహక సంఘం ఏర్పడింది.

ఈ సంఘానికి మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ కోయిరెన్‌సింగ్ అధ్యక్షులు.

## హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో ముతకబియ్యం సప్లయి

హైదరాబాద్, సెప్టెంబర్ 20— హైదరాబాద్-సికిందరాబాద్ నగరాలలో ముతక రకం బియ్యం సప్లయి ప్రారంభమైనట్టు డీస్ రేషనింగ్ ఆఫీసర్ తెలియజేశారు.

తక్కువ రాబడిగలవారు తమ రేషనులో సగం ముతకరకం, మిగతాసగం సన్న బియ్యం పొందవచ్చునని తెలుస్తున్నది.


# UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 38

[illegible] are invited for the [illegible] mentioned within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. *Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified.* Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms., indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and [illegible] with Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 23rd October, 1968 (4th November, 1968 for applicants from abroad and for those in the Andamans and Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 1 and 10 permanent. Posts at S. Nos. 5, 6, 11, 16 and 17 temporary but likely to be retained on permanent basis. Posts at S. Nos. 2 and 18 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 3, 4, 7, 8, 12 and 13 temporary but likely to continue. Posts at S. Nos. 9, 14 and 15 temporary.

Two posts at S. No. 8 and one post each at S. Nos. 9 and 12 reserved for Scheduled Castes candidates. One post at S. No. 8 and one post each at S. Nos. 9 and 12 reserved for Scheduled Tribes candidates. Post at S. No. 10 reserved for Scheduled Tribes candidates failing which for Scheduled Castes candidates. If no suitable candidates from such communities are available, all the above posts are to be treated as unreserved. Post at S. No. 3 reserved for Scheduled Castes candidates failing which for Scheduled Tribes candidates and applications of Scheduled Castes and Scheduled Tribes candidates only will be considered.

**1. One Wireless Adviser to the Government of India, Department of Communications.** Pay Rs. 1800—100—2000—125—2250. Age preferably 50 years and below. Qualifications essential (i) Degree in Telecommunication Engineering of recognised university or equivalent. *OR* Degree of recognised university in Electrical Engineering with Radiocommunication as special subject or equivalent. *OR* degree of recognised university in Science with Physics and Mathematics. *OR* M. Sc. degree with Wireless Communication, Electronics, Radio Physics, Radio Engineering or allied subjects. (ii) About 5 years' experience as Deputy Wireless Adviser to the Government of India. *OR* About 5 years' experience in the technical wing of a wireless organisation and about 15 years' experience in a responsible position in a telecommunication organisation of which about 6 years must be in a position of superior technical and administrative responsibilities. *OR* About 15 years' experience as a senior scientist or research worker in a well-known organisation connected with wireless or telecommunications.

**2. One Joint Commissioner (Machinery), Ministry of Food, Agriculture, Community Development & Cooperation (Department of Agriculture).** Pay Rs. 1600—100—1800. Age 50 years and below. Qualifications essential (i) Degree in Mechanical Engineering/Agricultural Engineering of a recognised university or equivalent. (ii) About 12 years' experience in designing and production of agricultural implements and machinery including experience of operation, maintenance and repair of tractors, mobile equipments and other agricultural implements in a workshop of repute. (iii) Experience of testing and development of agricultural equipments. (iv) About 7 years' administrative experience in Government department/reputed engineering organisations.

**3. One Officer-in-Charge, Regional Station for Conducting Demonstration of Forage Production at Ankaleshwar (Gujarat), Ministry of Food, Agriculture, Community Development & Cooperation.** Pay Rs. 1100—50—1400. Age 45 years and below. Qualifications essential (i) Bachelor's degree in Agriculture from a recognised university or equivalent. (ii) Post-graduate degree in Agronomy with specialisation in forage production. (iii) About ten years' experience in a responsible position in planning and organising fodder farming or research or extension on a large farm connected with fodder production, grasses and pasture.

**4. One Assistant Commissioner (Soil Conservation), Ministry of Food, Agriculture, Community Development & Cooperation.** Pay Rs. 700—40—1100—50/2—1250. Age 40 years and below. Qualifications essential (i) M.Sc. in Agronomy or B.Sc. in Agriculture, Chemistry or Botany with post-graduate diploma training in Agronomy at Indian Institute of Agricultural Research. (ii) About eight years' research/practical experience in Agronomy of which 5 years should be with special reference to soil conservation.

**5. One Senior Scientific Officer, Grade I, Electronics & Radar Development Establishment, Bangalore, Ministry of Defence.** Pay Rs. 700—50—1250. Age preferably below 40 years. Qualifications essential (i) At least second class degree in Chemical Engineering of a recognised university or equivalent with Electrochemical Technology as one of the subjects or a post-graduate degree in Electrochemistry. (ii) About four years' experience in an institution/industry/government department or commercial concern in electroplating, electroforming, anodizing, electroforming of wave guides, plating on plastics, potting encapsulation and embedding of electronic packages, printed and multilayer circuitry and vacuum deposition.

**6. One Senior Scientific Officer, Grade II, Research and Development Establishment (Engineers), Ministry of Defence.** Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) Second class degree in Civil Engineering of a recognised university or equivalent. (ii) About two years' experience in research/design and development in engineering equipment stores.

**7. One Scientist, Research and Development Organisation for Electrical Industry, Bhopal, Ministry of Industrial Development & Company Affairs.** Pay Rs. 400—40—800—50—950. Age 35 years and below. Qualifications essential (i) Master's degree in Mathematics/Applied Physics from a recognised university or equivalent. (ii) About one year's experience in the use of digital computors or study of the application of mathematical techniques in solving problems of electrical/mechanical engineering. *OR* About one year's experience of study/research of physical phenomena preferably relating to electrical engineering.

**8. (a) Four Inspectors (Vanaspati), and (b) Two Chemists (Vanaspati), Directorate of Sugar and Vanaspati, Ministry of Food, Agriculture, Community Development & Cooperation.** Pay: *For post at (a)*: Rs. 350—25—500—30—590—EB—30—800. *For post at (b)*: Rs. 325—15—475—EB—20—575. Age 35 years and below. Qualifications essential: *For posts at (a) & (b)*: (i) M.Sc. degree in Chemistry/Applied Chemistry with specialisation in Oils and Fats or a degree in Oil Technology of a recognised university or equivalent. (ii) About one year's practical experience in the analysis of vegetable oils and fats [(for posts at (a) only)]. *OR For posts at (a) and (b)*: (i) Degree in Science followed by a diploma in Oil Technology from a recogn

# అనంతపురం జిల్లాలో దుర్భిక్ష పరిస్థితులు

## కేంద్ర బృందం పరిశీలన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

అనంతపురం, సెప్టెంబరు 20—కేంద్ర ప్రభుత్వ వ్రణాళికా సంఘం సలహాదారు శ్రీ డి. డి. సాథే నాయకత్వాన అయిదుగురితో కూడిన బృందంవారు 16 వ తేదీన ఇక్కడికి వచ్చారు.

జిల్లా కలెక్టరు శ్రీ డి. అరోరా వారిని ఆహ్వానించి, జిల్లాలోని దుర్భిక్ష పరిస్థితులను వివరించారు.

వారి వెంట ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ బోర్డు సభ్యులు శ్రీ విఠల్‌రావు కూడా వున్నారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ టి. రామచంద్రారెడ్డి కేంద్ర బృందంవారికి విజ్ఞాపన పత్రాన్ని సమర్పిస్తూ కరవు నివారణకు ఇదివరకే కేంద్ర ప్రభుత్వానికి 16 కోట్లకు పథకాన్ని సమర్పించామని, దానిని మంజూరు చేయవలెనని కోరారు.

శ్రీ సాథె బదులు చెబుతూ కేంద్ర ప్రభుత్వానికి వున్న ఆర్థిక వనరుల నుంచి పదికాలం కరవు. వరదలు మొదలయిన అస్తుల ఉపయోగానికి రాష్ట్రానికు ఇవ్వడం జరుగుతుందన్నారు

ఇదికాక వంద కోట్లు దేశంలో ప్రత్యేక పథకాలకు కేటాయించడం జరిగిందని, ఆ ముత్తాన్ని రాష్ట్రాల మధ్య విభజిస్తారని, ఆంధ్రప్రదేశ్‌కు రు. 8.5 కోట్లను కరవు నివారణకు మంజూరు చేశారని, దానిలో రు 5.5 కోట్లను ఇదివరకే తీసుకోవడం జరిగినదని ఆయన స్పష్టీకరించారు.

వచ్చే పంచవర్ష వ్రణాళికలో అనంతపురం జిల్లాకు సంబంధించిన రు. 16 కోట్ల పథకాన్ని పరిశీలించగలమని, కాని, విశాల ప్రాతిపదికతో మొత్తం జిల్లాకు కాకుండా రాష్ట్రవారీగా కేటాయించడం జరుగుతుందని శ్రీ సాథే అన్నారు. రాష్ట్రప్రభుత్వంద్వారా జిల్లా కేటాయింపులు జరుగుతాయని ఆయన వివరించారు.

# ఆదర్శోపాధ్యాయుడు శ్రీ నల్లూరి మోజస్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, సెప్టెంబరు 20— కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ బహుమతుల జాబితాలో ప్రథమ ఆదర్శ ఉపాధ్యాయుడుగా బందరు మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో సహాధ్యాయుడుగా వ్యవహరిస్తున్న శ్రీ నల్లూరి మోజస్ పేరును పేర్కొన్నారు.

శ్రీ నల్లూరి మోజస్ 1919 లో కృష్ణా జిల్లా శ్రీ రంగవరంలో జన్మించారు. నటుడుగా, గాయకుడుగా గణుతికెక్కారు. 1939 లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు.

1942 లో మిలటరీలో చేరి వార్ వరకు శ్రీ బళ్ళారి రాఘవాచారి అధ్యక్షతన నాటకాల ప్రదర్శనలు ఇచ్చారు. మిలటరీవారికి పాట్నాలో నిర్వహించిన వివిధ భాషల నాటకాల పోటీలలో ప్రథమ బహుమతిని స్వీకరించారు. 1948 లో తిరిగి బందరు పురపాలక సంఘం పాఠశాలలలో ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించారు.

1953 నుంచి నేటివరకు బందరులోని ఉపాధ్యాయ కేంద్రానికి కార్యదర్శిగా వుంటూ మునిసిపల్ టీచర్సు అసోసియేషన్ అధ్యక్షులుగా, కార్యదర్శిగా పదవులను నిర్వహించారు. 1961 లో భారత స్కౌట్, గైడ్సులో చేరి వివిధ పరీక్షలలో కృతార్థులై "హిమాలయా ఉద్వ్యాడ్డీ" అర్హత పొంది కృష్ణాజిల్లా "కబ్ మాస్టరు"గా వ్యవహరిస్తున్నారు. అభినయ గీతాలు, జాతీయ గీతాలు వ్రాసి బాల బాలికలకు శిక్షణ ఇస్తున్నారు.

శ్రీ మోజస్ కుటుంబం అంతా అధ్యాపక వృత్తిలో వున్నారు. తెలుగుదేశంలో అనేక మంది పీఠికాస్థులు ఉన్నత పదవులలో వున్నారు.

## విజయదుర్గ సంగీత విద్వత్సభ

విజయవాడ, సెప్టెంబరు 20 — స్థానిక శ్రీ విజయదుర్గ సంగీత విద్వత్సభ ఆధ్వర్యాన 21వ తేదీ సాయంత్రం అయిదు గంటలకు సంగీత విద్వాన్ శ్రీ మంగళంపల్లి పటాభిరామయ్య 75వ జన్మదినోత్సవం సత్యనారాయణపురం శ్రీ పద్మా గోపాలకృష్ణయ్య భవనంలో శాసన మండలి సభ్యులు, రాష్ట్ర సంగీత, నాటక అకాడెమీ అధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్రరావు అధ్యక్షతన జరుగుతుంది. అయిదు సంస్థల వారు శ్రీ వట్టాభి రామయ్యను సన్మానిస్తారు. ఎనమండుగురు ప్రముఖులు ఉపన్యసిస్తారు. రాత్రికి గాత్ర కచేరీలు జరుగుతాయి.

## తెనాలిలో కన్నపు దొంగతనం

తెనాలి, సెప్టెంబరు 20—స్థానిక మారిస్ పేటలో 15 వ తేదీ రాత్రి శ్రీ వయ వెంకటరత్నమాజీక్కారావు ఇంట దొంగలు పడి మొత్తం రు. 3,500 విలువగల వెండి సామానులు, బంగారపు నగలు దొక్కుంటు, దుస్తులను దోచుకుపోయారు. కన్నంవేసి, తాళాలుతీసి దొంగలు ఇంట్లో ప్రవేశించారు.


## వర్గీకృత ప్రకటన

### పొందండి

జపాన్ మోడల్ అర్వరట్టు 3 బ్యాండ్ల ట్రాన్సిస్టరు రు. 10 లకు వెలపరి బాయిదాలపై పొందండి. ధర రు. 265/—లు.

CAPITAL TRADERS, (AJV)
P.B. 1477, Delhi-6.


# ఖమ్మంలో ఇరువర్గాల కొట్లాట

## అతివాద, ఉగ్రవాద కమ్యూనిస్టులపై ప్రత్యారోపణలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖమ్మం, సెప్టెంబరు 20—మొన్న రాత్రి స్థానిక గుట్టల బజారు ప్రాంతంలో రెండు వర్గాలవారు సుమారు రెండు గంటలపాటు బీభత్సంగా కొట్టుకొన్నారు.

ఇరువైపుల సుమారు చెరి 70 మంది వరకు ఈ కొట్లాటలో పాల్గొన్నారు. కర్రలు, రాళ్ళను వినియోగించారు.

నలుగురికి తీవ్రమైన గాయాలు తగిలాయి. వారిని హాస్పటల్‌కు పంపారు.

ఈ విషయంలో పోలీసులు కొంతమందిని తమ అదీనంలోకి తీసుకొని తరువాత వారిని జామీనుమీద వదిలివేశారని తెలుస్తున్నది.

ఈ దెబ్బలాటలో పాల్గొన్న ఉభయ పక్షాలవారు అతివాద కమ్యూనిస్టులే అని తెలుస్తున్నది.

పోట్లాటకు కారణం మార్క్సిస్టులని ఉగ్రవాదులు, ఉగ్రవాదులని మార్క్సిస్టులు ఒకరిపై ఒకరు ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు.

## నిడదవోలు సైన్స్ టీచరుకు నేషనల్ అవార్డు

నిడదవోలు, సెప్టెంబరు 20— ఇక్కడి పరిషత్తు హయ్యర్ సెకండరీ పాఠశాలలో పనిచేస్తున్న సైన్సు టీచరు శ్రీ అయ్యగారి సత్యనారాయణమూర్తి "సైన్సు బోధనలో నూతన పద్ధతి" అని వ్రాసిన థీసిస్‌కు న్యూఢిల్లీలోని ఎడ్యుకేషనల్ రీసెర్చి-ట్రయినింగ్ నేషనల్ కౌన్సిల్ వారు అవార్డును ఇచ్చారు.

శ్రీ సత్యనారాయణమూర్తి ఇక్కడి పాఠశాలలో సుమారు తొమ్మిది సంవత్సరాల నుంచి సైన్సు టీచరుగా పనిచేస్తున్నారు.

శ్రీ మూర్తికి వ్యూయకు చెందిన డాక్టరు అయ్యగారి సూర్యనారాయణ కుమారుడు.

నేషనల్ అవార్డు విశేషగా నిర్ణయిస్తూ శ్రీ సత్యనారాయణమూర్తికి తంతిరాగానే అనేకమంది మిత్రులు, సహోదర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనను అభినందించారు.

## వరంగల్లులో నూతన కళాశాల

వరంగల్లు, సెప్టెంబరు 20— బందా కాంతయ్య స్మారక ఆర్ట్స్-సైన్స్ కళాశాలకు జిల్లా కలెక్టరు శ్రీ టి. పేదాంతం ప్రారంభోత్సవం చేశారు.

కళాశాల 19వ తేదీ నుంచి పని ప్రారంభిస్తుందని, ఆ రోజు విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ఉస్మానియా యూనివర్సిటీ ఉపాధ్యక్షులు వసంతరావు కాలేజీ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ టి. ఎస్. మూర్తి ప్రకటించారు.

శ్రీ టి. వాసుదేవరావు ప్రిన్సిపాల్‌గా నియమితులయారు.

పలువురు ప్రముఖులు సభకు హాజరయారు. శ్రీ తోటమారెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు.



హైదరాబాద్‌లోని మహిళా కళాశాలలో "విద్యార్థి సంఘాల పాత్ర" అనే విషయమై గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తున్న విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు

# పల్లెలు:బస్తీలు

**కొయ్యలగూడెం :** హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ టి. సుబ్బారావు విడదవోలు బదిలీఅయిన సందర్భంగా శ్రీ కృష్ణమూర్తి అధ్యక్షతన వీడ్కోలుసభ జరిగినది. సభలో పలువురు ఉపాధ్యాయులు శ్రీ సుబ్బారావు గుణగుణాలగురించి ఉపన్యసించారు. తేనేటివిందు జరిగినది. శ్రీ విమ్మలూరి సత్యనారాయణ వందన సమర్పణంతో సభ ముగిసినది.

**బందరు :** ఎల్. ఐ. సి. ఫైనాన్సు అసోసియేషన్‌వారు ఇక్కడి బుట్టాయిపేట హాలులో "కాబూలీవాలా" నాటకాన్ని ఇటీవల ప్రదర్శించారు. శ్రీ కె. వి. శ్రీరామ్ దర్శకత్వంవహించిన ఈప్రదర్శనంలోనర్స శ్రీఎస్.రాధాకృష్ణరావు, కె.వి. శ్రీరామ్, ఎం. ఎ. వి. ప్రసాదరావు, వై. సుబ్రహ్మణ్యం, యు. సుబ్బారామయ్య, ఏ. నిర్మలకుమార్, కుమారి విజయలక్ష్మి, రాధిక, చిరంజీవి హైమవతి పాల్గొన్నారు.

**తాడేపల్లిగూడెం :** తూర్పు గోదావరిజిల్లా మండపేట పురపాలక సంఘం కార్యదర్శి శ్రీ వేదం వెంకట సుబ్బయ్య ప్రమోషన్‌తో హైదరాబాద్ వాల్యూమన్ ఆఫీసరుగా బదిలీ అయారు. ఆయన స్థానే పురపాలక సంఘం కార్యదర్శిగా శ్రీ జి. రాజశేఖర గుప్తా ఛార్జి తీసుకొన్నారు.

**బందరు :** కృష్ణాజిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటరుగా శ్రీ మండలి శ్రీనివాసరావు. గవర్నమెంటు ప్లీడరుగా శ్రీ గుండా రంగనాయకులు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరుగా శ్రీ జి. ఎస్. ప్రకాశరావు బిడుమిత్తులయిన సందర్భంగా వీరి గౌరవార్థం శ్రీ దాసరాల బ్రహ్మానందరావు, కాంగ్రెసు భవనంలో ఇటీవల విందు చేశారు. శ్రీ గుండా రంగనాయకులు గౌరవార్థం స్థానిక కమిటీలోకు వర్తకుల సంఘం వారు సభ జరిపి, తేనేటి విందు చేశారు. శ్రీ కాశేవల్లి శ్రీరామశాస్త్రి అధ్యక్షత వహించారు. సర్వశ్రీ జి. వి. గున్నయ్య చెట్టి, పన్నాల వేణుగోపాలరావు, భాగవతుల రామారావు, నాయుడు నాగేశ్వరరావు, కె. రామకృష్ణరావు ప్రసంగించారు శ్రీ రంగనాయకులు కృతజ్ఞత తెలియజేశారు.

**అంబాజీపేట :** తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట పంచాయతీ సమితిలో గత నెలలో కుటుంబ నియంత్రణ పథకం కింద సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు విస్తృతంగా జరిగాయి. వి. డి. ఓ శ్రీ తటవర్తి సుబ్బారావు పర్యవేక్షణలో సమితి పిబ్బంది, ప్రచార సాధన సంపత్తితో వానపల్లి, ఈతకోట, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యం సాంకేతిక సహాయ సంపత్తితో కొత్తపేట, పెరిచేరు, ఈతకోట, ఆత్రేయపురం, పురిందిండి తదితర గ్రామాలలో ఎనమండుగురికి శస్త్రచికిత్సలు కావించారు.

**తుని :** యలమంచిలి తాలూకా రజక జన సేవా సంఘ కార్యవర్గం మొన్న నామవరంలో సమావేశమయినది. సమావేశానికి తూర్పు గోదావరి జిల్లా రజకజన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కొత్తపల్లి చంద్రరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో యలమంచిలి తాలూకా రజకజన సంఘం అధ్యక్షులు, శ్రీరామపురం సంఘాధ్యక్షులు శ్రీ కీలం వసంతు, పాయకరావుపేట సంఘాధ్యక్షులు శ్రీ మదనాడ అప్పన్న తదితరులు ఉపన్యసించారు.

**వరంగల్లు :** ఇటీవల ఇక్కడి దుర్గేశ్వర స్వామి ఆలయంలో "కిన్నెర" సాంఘిక నాటక ప్రదర్శనం జరిగినది. నాటక రచయిత శ్రీ రాజాశివానంద్. గత పది సంవత్సరాలుగా కళారంగంలో సేవచేస్తున్న దివ్యకళారాధన మద్రాసు ఉపశాఖను వరంగల్లులో స్థాపించిన సందర్భంగా స్థానిక సమాజ సభ్యులు "కిన్నెర"కు ప్రదర్శించారు. శ్రీ ఏ. వి. రమణ నాయకానికి దర్శకత్వం వహించారు. సర్వశ్రీ సోహన్. సత్యనారాయణ, ఎస్. ఎస్. రామవరాల, ఎం. వి. పతి. వి. జి, కె. ప్రసాద్, ఎస్. వి. కె. రెడ్డి, ఆర్. శంకరరావు, కుమారి కె. లక్ష్మీదేవి, బేబీపద్మ నాటకంలో పాత్రధారులు.

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ శాలివాహన సంఘం కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా మహాసభ విస్సన్నపేటలో మొన్న జరిగినది. శ్రీ కానర్ల శివలింగం అధ్యక్షత వహించారు. జనరల్ అర్జనైజరు డాక్టరు జి. ఎ. శేషయ్య "సంఘమిత్ర" శ్రీ బలాపురం వెంకయ్య మొదలైనవారు మట్టి పరిశ్రమవారు పడే బాధలు, మట్టి పరిశ్రమాభివృద్ధి అవశ్యకత గురించి ఉపన్యసించారు. తాలూకా, ఫిర్కా అర్జనైజర్ ఎన్నిక జరిగినది. శ్రీ గొల్లపల్లి ఆంజనేయులు వందనసమర్పణంతో సభ జయప్రదంగా ముగిసినది.

**భీమదేవరపల్లి :** కరీంనగరంజిల్లా భీమదేవరపల్లి సమితికి చెందిన కొప్పూరులో ఇటీవల పేషెంట్మీ అవగాహన క్యాంపును నిర్వహించారు. వంగర ప్రాథమికారోగ్య కేంద్రానికి చెందిన డాక్టరు ఎ. రామనాథం 20 మందికి అవగాహనకలిగించారు. బ్లాకు ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేటరు శ్రీ బి. వీరాంజనేయులు, హెల్త్ ఇన్‌స్పెక్టరు శ్రీ మహమ్మద్ మసియుద్దీన్, గ్రామసేవక్ శ్రీ ఇంద్రకరన్. స్థానిక నాయకులు క్యాంపు నిర్వహణలో ఎక్కువ శ్రద్ధ వహించారు.

**చీపురుపల్లి :** స్థానిక జిల్లా పరిషత్తు హైస్కూలులో "భాస్కర మేథమెటిక్స్ క్లబ్బు"పమొన్న ప్రారంభోత్సవం జరిగినది. హెడ్మాస్టరు శ్రీ రామకృష్ణరావు అధ్యక్షతన జరిగిన సభలో, విజయనగరం మహారాజా కాలేజీ మేథమెటిక్స్ హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు శ్రీ పేరిశెట్టి మాట్లాడుతూ విద్యార్థులు 'లాజికల్ థింకింగ్' కలిగివుండాలని అన్నారు. శ్రీ ఆనంద్‌సాగర్ కృతజ్ఞతలతో సభ ముగిసినది.

**రాజాం :** శ్రీకాకుళం జిల్లా పాలకొండ తాలూకా రాజాంలో ఇటీవల అడ్వకేటు శ్రీ యర్రమిల్లి శ్రీనాథరావు అధ్యక్షతన రజక మహాసభను ఆంధ్రప్రదేశ్ రజక సంఘ, ప్రధాన కార్యదర్శి శ్రీ మువివల్ల వీరయ్య ప్రారంభించారు. నూతన సంవత్సరానికి శ్రీ చల్లపల్లి సూర్యనారాయణ అధ్యక్షులు, శ్రీ కొమరపురి ఆదియ్య సెక్రటరీ, ఉపాధ్యక్షులు : శ్రీ కొమరపురి కాశయ్య, కోశాధికారి శ్రీ కొమరపురి వెంకయ్యను ఎన్నుకొన్నారు.

**గణపవరం :** సాయితత్వ ప్రచారకులు శ్రీ బషీర్‌బాబా గణపవరం పర్తకసంఘం ఆహ్వానంతో మొన్న ఇక్కడకు వచ్చారు. సంఘం తరపున అధ్యక్షులు శ్రీ కాళ్ళహరి సుబ్బారావు, ఆహ్వానసంఘం తరపున మాజీ అధ్యక్షులు శ్రీ రుద్రరాజు సత్యనారాయణ రాజు బాబాకు స్వాగతం పలికారు. శ్రీ కన్యకాపరమేశ్వరి పర్తకసంఘ భవనంలో జరిగిన సభలో బాబా తత్వోపన్యాసాలు చేశారు.

## దిగంబర కవుల తృతీయ సంపుటి

### విశాఖపట్నంలో అర్ధరాత్రి బిచ్చగత్తెచే ఆవిష్కరణ

విశాఖపట్నం, సెప్టెంబరు 20—దిగంబర కవుల తృతీయ సంపుటాన్ని ఇటీవల ఇక్కడి లక్ష్మీటాకీసు సెంటరులో 20 సంవత్సరాల బిచ్చగత్తె ఎదమసూరి యశోద అర్ధరాత్రి ఆవిష్కరించినది.

ఈ "సంపుటిని కంచికచర్ల కోటేశు" స్మృతిలో వెలువరించారు.

ఈనాటి వ్యవస్థ మార్పుకు తాము కోరుతున్న నూతన విధానాన్ని దిగంబర కవులు వివరించారు,

సంచాలకులు శ్రీ సుబ్రహ్మణ్యం దిగంబర కవులను పరిచయం చేశారు. చెరబండరాజు, జ్వాలాముఖి, నిఖిలేశ్వర్, నగ్నముని, తమ దిక్కలను పుట్‌పాత్‌పైనే చదివారు.

ఇంతకుపూర్వం ఈ కవుల ప్రథమ, ద్వితీయ సంపుటాలను హైదరాబాద్, విజయవాడలో రిజెవాలా, హోటల్ క్లీనరులు ఆవిష్కరించారు.

విశాఖలో ఆవిష్కరణకు శ్రీ రాదకొండ, శ్రీ పురివండా అప్పలస్వామి, శ్రీ బలివాడ కాంతారావు తదితర ప్రముఖ స్థానిక రచయితలు, పలువురు విద్యార్థినీ విద్యార్థులు, పుర ప్రముఖులు హాజరయారు.

## హత్యా నేరం కేసులో ముద్దాయిల విడుదల

### వారు నిర్దోషులని రాజమండ్రి అడిషనల్ సెషన్స్ జడ్జి తీర్పు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, సెప్టెంబరు 20 —తూర్పు గోదావరిజిల్లా కొత్తపేట తాలూకా వడ్డి వద్రుకు చెందిన కారంకి మునెయ్య అనే అతను నుజాతమ్మ అనే స్త్రీని హత్యచేసి పారిపోయినట్టు, రొక్కాల చిన వీరాస్వామి మొదలయిన అయిదుగురు ముద్దాయిలు అతనిని పట్టుకొని నుజాతమ్మ పడివున్నచోటకు తీసుకుపోయి కొట్టినట్టు, అరవ ముద్దాయి వారదండమ్మ అతనిపోట్లో చిమంపోనినట్టు, తరువాత ఆ మునెయ్య రాజమండ్రిలోని ప్రభుత్వం ఆసుపత్రిలో చనిపోయినట్టు, అతనిని రొక్కాల చినవీరాస్వామి, వార దండమ్మ తదితరులు దండెం పట్టుగా ఆత్రేయపురం పోలీసువారు ఐ.పి.సి 302, 34 సెక్షన్‌ల కింద పెట్టిన కేసును రాజమండ్రి అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ ఎం. ఎ. ఛాదర్‌ఖాన్ విచారించి ముద్దాయిలు నిర్దోషులని విడుదలచేస్తూ ఇటీవల తీర్పు చెప్పారు.

ఒకటి నుంచి అయిదవ ముద్దాయిల తరపున శ్రీ జొన్నలగడ్డ సూర్యనారాయణ ఆరవ ముద్దాయి తరపున శ్రీ ఎం.వి.వి. ఎస్.ఆర్. శర్మ, శ్రీ ఎం. శేషగిరిరావు వాదించారు, ప్రాసిక్యూషన్ తరపున శ్రీ జి ఎస్, కృష్ణ హాజరయారు.

## ఒంగోలులో మంచి నీటి సరఫరా స్థితి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, సెప్టెంబరు 20— గత పది రోజులుగా ఇంజన్లు చెడి, ఒంగోలుకు నీటి సరఫరా ఆగిపోయినది.

ఒక ఇంజన్ మరమ్మతులు పూర్తికాగా 12వ తేదీనుంచి కుళాయిల నుంచి నీరు ఒంటిపూట వస్తున్నది.

రెండవ ఇంజను ఎప్పుడు దాగువరుతుందో తెలియరాలేదు.

## గుంటూరులో ప్రముఖ పొగాకు వ్యాపారి మృతి

గుంటూరు, సెప్టెంబరు 20—ప్రముఖ పొగాకు వ్యాపారి, ఈస్టిండియా టుబాకో కంపెనీ డైరెక్టరు శ్రీ పై. ఎస్. కె. ప్రకాశరావు సోదరుడు శ్రీ యర్రంనేని కోటేశ్వరరావు మొన్నమధ్యాహ్నం ఇక్కడ మృతిచెందారు.

ఆయన వయస్సు 53 సంవత్సరాలు. భార్య, కుమారుడు, ఇరువురు కుమార్తెలు వున్నారు.

శ్రీ కోటేశ్వరరావు మృతి చెందినట్టు తెలియగానే సర్వశ్రీ చేబ్రోలు హనుమయ్య, ఎల్. వి. రత్తయ్య, ఎస్. అంకమ్మ, మన్నె చినవాగయ్య, డాక్టరు కాపరనేని సదాశివరావు, ఎ. ఎస్. చౌదరి, మంగళదాస్, వి. తక్కర్, హాజీ నులే మాన్ ఖాన్, గోగినేని శివకయ్య, ఎం. వెంకటేశ్వర్లు తదితర పురప్రముఖులు ఆయన గృహానికి వెళ్ళి తమ సానుభూతిని తెలిపి కుటుంబాన్ని పరామర్శించారు.

# ఆకాశవాణి

## ఆదివారం సెప్టెంబర్ 22

### విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పాలంపనులు 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.30 బొమ్మరిల్లు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 రంగవల్లి, 1.30 ఆంగ్లంలో వార్తలు 1.50, తెలుగులో వార్తలు, 3.00 నాటక సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 రూపకం, 6.45 వెలుగుబాటు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వంటనీమలు, 7.45 సమస్యా పూరణం, 8.00 చిత్రతరంగిణి, 8.15 ప్రవచనం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ధీర్లీనుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

### హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 7.45 స్తుతిమాల, 7.55 సూక్తిముక్తావళి, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 రంగవల్లి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, 2.00 చిత్రసీమ, 2.15 బాలవినోదం, 3.00 నాటక సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతం, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 రూపకం, 8.15 ఈ మానవపాట, 8.20 నగరవాణి, 8.30 పాటలు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ధీర్లీనుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.40 జన గణ మన ప్రసార సమాప్తి.

### హైదరాబాద్—బి

మ॥ 2.00 చిత్రవథోపే, 2.10 ఉర్దూలో వార్తలు, 2.20 సుగంధసంగీత్, 2.30 బచ్చోంకేలియే, 9.00 చిత్రవథోపే, 9.15 ఉర్దూలో వార్తలు, 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.00 జనగణమన ప్రసార సమాప్తి.

### మద్రాసు—ఎ

406.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.30 నేటి కార్యక్రమ వివరణ, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.50 వాద్యసంగీతం, 7.30 చిత్రగానం, 9.15 చిత్రతరంగం, 10.30 మధురగీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.00 ఎల్. కృష్ణన్, 12.30 సూర్యకాంతి, 1.00 వీణ, 1.30 వాద్యగోష్ఠి, 1.45 చిత్రగానం, సా॥ 5.45 వాద్యసంగీతం, 6.15 కార్యక్రమ వివరణ, 6.30 ప్రసంగం, 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 8.45 రేడియో న్యూస్ రీల్, 9.00 ఆంగ్లంలో వార్తలు, 11.00 జనగణమన ప్రసార సమాప్తి.

### మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.57 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు, 7.30 మద్రాసు ఎ వలె, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 మద్రాస్ ఎ వలె, 8.45 ఆటవిడుపు, 9.30 కళారంగం, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు 1.50 తెలుగులో వార్తలు, 2.00 కన్నుగినాటిక సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 మద్రాసు ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.30 గీతమాలిక, 8.00 ఎల్. కృష్ణన్, 8.45 ఇతర ప్రాంత సంగీతం, 9.00 ఆంగ్లములో వార్తలు, 9.15 ధీర్లీనుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన ప్రసార సమాప్తి.

## భీమదేవరపల్లి :

కరీంనగరంజిల్లా భీమదేవరపల్లి సమితికి చెందిన కొప్పూరులో ఇటీవల పేషెంట్మీ అవగాహన క్యాంపును నిర్వహించారు. వంగర ప్రాథమికారోగ్య కేంద్రానికి చెందిన డాక్టరు ఎ. రామనాథం 20 మందికి అవగాహనకలిగించారు. బ్లాకు ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేటరు శ్రీ బి. వీరాంజనేయులు, హెల్త్ ఇన్‌స్పెక్టరు శ్రీ మహమ్మద్ మసియుద్దీన్, గ్రామసేవక్ శ్రీ ఇంద్రకరన్. స్థానిక నాయకులు క్యాంపు నిర్వహణలో ఎక్కువ శ్రద్ధ వహించారు.

## చీపురుపల్లి :

స్థానిక జిల్లా పరిషత్తు హైస్కూలులో "భాస్కర మేథమెటిక్స్ క్లబ్బు"పమొన్న ప్రారంభోత్సవం జరిగినది. హెడ్మాస్టరు శ్రీ రామకృష్ణరావు అధ్యక్షతన జరిగిన సభలో, విజయనగరం మహారాజా కాలేజీ మేథమెటిక్స్ హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు శ్రీ పేరిశెట్టి మాట్లాడుతూ విద్యార్థులు 'లాజికల్ థింకింగ్' కలిగివుండాలని అన్నారు. శ్రీ ఆనంద్‌సాగర్ కృతజ్ఞతలతో సభ ముగిసినది.

## రాజాం :

శ్రీకాకుళం జిల్లా పాలకొండ తాలూకా రాజాంలో ఇటీవల అడ్వకేటు శ్రీ యర్రమిల్లి శ్రీనాథరావు అధ్యక్షతన రజక మహాసభను ఆంధ్రప్రదేశ్ రజక సంఘ, ప్రధాన కార్యదర్శి శ్రీ మువివల్ల వీరయ్య ప్రారంభించారు. నూతన సంవత్సరానికి శ్రీ చల్లపల్లి సూర్యనారాయణ అధ్యక్షులు, శ్రీ కొమరపురి ఆదియ్య సెక్రటరీ, ఉపాధ్యక్షులు : శ్రీ కొమరపురి కాశయ్య, కోశాధికారి శ్రీ కొమరపురి వెంకయ్యను ఎన్నుకొన్నారు.

# జీవవీక్షణం

## అధికార్ల ఆదర్శ నిర్ణయం

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లా విద్యాశాఖాధికారులందరు సమావేశమై చేసిన నిర్ణయాలలో ఉపాధ్యాయులకు సంబంధించిన వ్యవహారాలు పక్షం రోజులకు మించి పెండింగులో పుండరాదనే నిర్ణయం ప్రశంసా పాత్రమైనది.

ఒక్కొక్క కార్యాలయంలో పది సంవత్సరాల నుంచి పెండింగులో వున్న పైళ్ళు కూడా వున్నాయంటే అతిశయోక్తి కాదు.

ఇప్పుడు అధికారులు చేసిన నిర్ణయం వల్ల నూతన శకారంభమైనదని చెప్పవచ్చు.

ఈ నిర్ణయం ఇతర రాష్ట్రాలవారికి కూడా ఆదర్శప్రాయం కాగలదు.

ఇది ఇతరులకో కొక్కెం పేరకు కాకతమకు తామంగా చేసిన నిర్ణయం కనుక అధికారులు ఈ నిర్ణయాన్ని శేషంలం కాగితాల మీదగాక ఆచరణలో అమలు జరిపి తీరగలరని విశ్వసించవచ్చు.

ఇట్టి నిర్ణయం చేసిన, ప్రతిపాదించిన అధికారు లందరకు కృతజ్ఞతలు.

దేవరకొండ సన్నత్తు మారశర్మ,
కార్యదర్శి, సిటీ టీచర్సు అసోసియేషన్,
బందరు, కృష్ణాజిల్లా.

## కాంపౌండర్ల స్థితి

వైద్యశాఖలో కాంపౌండరుపు వున్న చరిత్ర మిగతా కేటగిరీలకు లేదని చెప్పడం అతిశయోక్తికాదు. కాంపౌండరు కేటగిరీ అనాదరణకు గురికావడం విచారకరం.

కాంపౌండరును డిపార్టుమెంటు ద్వారా కొద్దికాలం ట్రయినింగ్‌లో అగ్రీకల్చరల్ హెల్త్ వర్కరుగా కాని, హెల్త్ ఇన్‌స్పెక్టరుగా కాని ప్రమోషన్ ఛాన్సుతో నియమించాలి. అయిదు సంవత్సరాల పూర్తికాలం ఆఫీసు పనిచేసిన కాంపౌండరుకు అకౌంటు ఎక్సామినేషన్ యు. డి. సి. గా ప్రమోషన్ ఇవ్వాలి. కాంపౌండర్లకు 140—250 స్కేలులో వేతనం నిర్ణయించాలి. పది సంవత్సరాల సర్వీసుమీద సెలక్షన్ గ్రేడు కాంపౌండరుగా 180—320 స్కేలులో అవకాశం కలుగచేయాలి. గ్రేడు 11 ఫార్మసిస్టుగా పేరు మార్చాలి.

జిల్లా పరిషత్తు సర్వీసులోను, హెల్త్ సెంటర్లలోను, ఐ.టి.ఐ. హాస్పిటల్స్‌లోను ఇ. ఎస్. ఐ. హాస్పిటల్స్‌లోను వున్న కాంపౌండర్లను కూడా జిల్లా మెడికల్ ఆఫీసర్ల అధీనంలో వుండాలి. జిల్లా పరిష

## జిల్లా, తాలూకా స్థాయిలో కమిటీలు

### ఏర్పాటుకు మైనారిటీ వర్గాల అఖిల భారత సమాఖ్య ప్రయత్నాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 20— మైనారిటీ వర్గాల, బలహీనవర్గాల అఖిలభారతసమాఖ్య వారు జిల్లా, తాలూకా స్థాయిలో స్థానిక ప్రముఖులతో కమిటీలు ఏర్పాటుచేసే ఉద్దేశంతో రాష్ట్రంలో ప్రచారం సాగిస్తున్నారు.

సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేజర్ వి. ఎమ్. అహ్మద్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వి. సుల్తాన్ ఈ సందర్భంగా జిల్లాలలో పర్యటన జరుపుతున్నారు.

తమ ఇటీవల పర్యటన సందర్భంగా నీడు అనంతపూర్ జిల్లాలో కమిటీలనేర్పాటు చేశారు. శ్రీ ఎన్. యాగంటి అధ్యక్షులుగా శ్రీయుతులు జె. వి. దలవాయి, సులేమాన్ ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు అబ్దుల్ రహమాన్, ధారవ్వ నరసన్న కార్యదర్శులుగాను ఎన్నికయారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో శ్రీ దాసరి వందనం అధ్యక్షతన మరొక కమిటీ నిర్మించారు. శ్రీయుతులు షేరీఫ్, రామచంద్రరావు, మువలయ్య, బండి శ్రీనివాసరావులు ఇతర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

గుంటూరు జిల్లాకు శ్రీ పి. శౌరయ్య అధ్యక్షులుగా, శ్రీయుతులు షేకరహిం తుల్లా, పి. హనుమయ్య, దల్లావల్లి రామదాసు ఉపాధ్యక్షులుగా ఎన్నికయారు.

## ఐ. ఆర్. 8 వంగడం అద్భుత ఫలితాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 20— ఐ.ఆర్. ఎనిమిది రకం వరి వంగడం అద్భుతమైనదిగా ఋజువయింది.

పశ్చిమ గోదావరి జిల్లా పెనుమంట్ర బ్లాకులో శ్రీ కె. నరసింహరాజు తన 22 ఎకరాలలోను గత రాబీకాలంలో ఆరికోత్పత్తి నిచ్చే ఐ. ఆర్. ఎనిమిది విత్తనం వేశారు.

పగటున ఎకరాకు 2 625 కిలోల ధాన్యం రాలుబడి అయింది. కొన్ని చూములో ఎకరాకు మూడు వేల కిలోలు కూడా అయిందట.

శ్రీ రాజు ఎకరాకు 280 రూపాయలు వెచ్చించి 1435 రూపాయలు రాబడి పొందారు.

# నెల్లూరుజిల్లా మెట్టప్రాంతాలకు నాగార్జునసాగర్ నీరు

## ఎక్కువ ప్రాంతాలకు లభ్యంకాగలవని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

### దర్శి, పొదిలి, కనిగిరి తాలూకాల దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) నెల్లూరు, సెప్టెంబర్ 20—

కరవు ప్రాంతాలకు శాశ్వత సహాయక చర్యగా, అభివృద్ధి చెందిన ప్రాంతాలకు, వెనుకబడిన ప్రాంతాలకు మధ్య అసమానతలను తొలగించే ప్రయత్నంగా నెల్లూరుజిల్లాలోని దర్శి, పొదిలి, కనిగిరి వంటి మెట్ట తాలూకాలతో సహా అధిక భాగానికి నాగార్జునసాగర్ నీరు సరఫరా చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

దర్శి తాలూకాలో కొన్ని గ్రామాలకు మాత్రమే నాగార్జునసాగర్ నీరు లభ్యం అవుతాయని తక్కిన ప్రాంతాలకు అందవని ప్రజలలోవున్న అసమానతలను తొలగించడానికి ప్రయత్నిస్తూ, దర్శి తాలూకాలో 1.16 లక్షల ఎకరాలకు కనిగిరి తాలూకాలో 2.70 లక్షల ఎకరాలకు సాగర్ నీరు లభ్యమవుతుందని ఆయన వెల్లడించారు.

గుండ్లకమ్మ నదిమీద ఆక్విడెక్టు కాలవ రెండవదశలో 72 అడుగుల నుంచి 105 అడుగులకు పెరగ్చు చేస్తారని ఆయన చెప్పారు. దీని మూలంగా ఇంకా ఎక్కువ భాగం సాగుక్రిందికి రాగలదని ముఖ్యమంత్రి వివరించారు. నాగార్జున సాగర్ నిర్మాణం ఒక్క దశలోనే పూర్తి అవుతుందని దీనికి మరొక మూడు సంవత్సరాలు పట్టవచ్చునని ఆయన పేర్కొన్నారు.

దుర్భిక్ష బాధిత పొదిలి, దర్శి, కనిగిరి, తాలూకాల పర్యటన సందర్భంగా పొదిలి, దర్శి కనిగిరి, తిమ్మారెడ్డిపల్లె, హనుమంతునిపాడు గ్రామాలలో ఎరిగిన బహిరంగ సభలలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ వివరాలు వెల్లడించారు. కరవు బాధిత ప్రజలకు శాశ్వత సహాయదృష్ట్యా నాగార్జునసాగర్ ప్రయోజనాలను ఈ మెట్ట తాలూకాలకు కలిగించాలని ప్రజలు చేసిన విజ్ఞప్తులకు జవాబిస్తూ ఆయన ఈ వాగ్దానాలు చేశారు. ముఖ్యమంత్రికి చేసిన విజ్ఞప్తులలో నాగార్జునసాగర్‌కు నీరు సరఫరా అంతానికి అధికప్రాధాన్యం యివ్వబడింది.

పర్యటనలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు శ్రీ కోలం సిద్ధారెడ్డి శ్రీ ఎన్. చెంచు రామానాయుడు కూడా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీ శంకరన్, పరిషత్ చైర్మన్ శ్రీ ఎన్. చంద్రశేఖర రెడ్డి, శ్రీయుతులు ఆర్. నారపరెడ్డి, అనంత సంజీవరెడ్డి, రేదాల దశరథరామరెడ్డి మరికొందరు శాసనసభ్యులు ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి వెంట వున్నారు.

రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ కోలం సిద్ధారెడ్డి కూడా నాగార్జున సాగర్ విషయం ప్రస్తావించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రయోజనాలను నెల్లూరు జిల్లా అధికభాగం పొందగలదని, వచ్చే నాలుగు, అయిదు సంవత్సరాలలోను జిల్లాలో ఎనిమిది లక్షల ఎకరాలకు సాగర్ నీరు సరఫరా అవుతుందని ఆయన వెల్లడించారు.

పొదిలి,దర్శి, కనిగిరితాలూకాల దుర్భిక్ష ప్రాంతాలలో ప్రజల దయనీయస్థితిని చూచి ముఖ్యమంత్రి కలత చెందారు. అవసరమైన సహాయం వెంటనే చేస్తామని వాగ్దానం చేశారు. గత ఏడాది పంజారు చేసిన 32 లక్షల సహాయానికి రెట్టింపు సహాయం ఈ సారిమంజారు చేస్తామని ఆయన చెప్పారు. ఈ దుర్భిక్షస్థితి నివారిణ ప్రయత్నంలో రాష్ట్రానికి కేంద్రం నీలయినంత పెద్ద మొత్తం మంజారు చేయగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

నెల్లూరు జిల్లాకు రెండు రిగ్గులు సప్లయి చేస్తామని హామీయిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి వాటిని దర్శి, పొదిలి కనిగిరి తాలూకాలలో ఉపయోగించవలసిందిగా సూచించారు. కనిగిరి, పొదిలి తాలూకాలలో ఇంకా ఎక్కువ గ్రామీణ విద్యుచ్ఛక్తి విస్తరణ పథకాలు అమలుపరుస్తామని ఆయన వెల్లడించారు.

12 లక్షలు ఖర్చుకాగల కనిగిరి పట్టణ మంచినీటి సరఫరా పథకాన్ని 1960 ఏప్రిల్ తరువాత అమలుపరుస్తామని ఆయన వాగ్దానంచేశారు.

నెల్లూరు జిల్లా దర్శి, కనిగిరి, పొదిలి, కందుకూరు తాలూకాలను గుంటూరు జిల్లాలోని దక్షిణ, పశ్చిమ తాలూకాలతో కలిపి ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇది బహుశ అక్టోబరు తరువాత సాధ్యపడవచ్చునని ముఖ్యమంత్రి ప్రకటించారు. కొత్త జిల్లా కేంద్రం నర్సరావుపేట కాదోదని ఆయన విశదపరచారు.

శ్రీయుతులు ఎన్. చెంచు రామానాయుడు, ఆర్. దశరథరామిరెడ్డి, కె. నారాయణస్వామి, రావిపాటి మహానంద పురి వెంకటరెడ్డి ప్రభృతులు జిల్లాలోని కరవు పరిస్థితుల గురించి ముఖ్యమంత్రికి వివరించి సత్వర సహాయంకోసం అభ్యర్థించారు.

పొదిలి, కాళ్ళూరు, తర్లుబాడు, వెలిగండ్ల, కనిగిరి పంచాయతీ సమితుల అధ్యక్షులు శ్రీయుతులు ఎమ్. రామారెడ్డి, చెంచయ్య నాయుడు, జి. వెంకటరెడ్డి, సిద్ధిరెడ్డి, వెంకయ్యనాయుడు ముఖ్యమంత్రికి సహాయం కోరుతూ మంత్రులకు మెమొరాండాలు సమర్పించారు.

కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎల్లమందా రెడ్డి, శ్రీ కాశిరెడ్డి, జనసంఘం నాయకులు శ్రీ శ్రీహరి పలుపుడు పంచాయతీ సర్పంచ్‌లు కూడా మంత్రులకు మెమొరాండాలు సమర్పించారు.

## జిల్లా కాంగ్రెసు ఎన్నికలు

### ప్రశాంతంగా జరుపుకోవాలని రాకినాడ కార్యకర్తల సభలో రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, సెప్టెంబరు 20— జిల్లాలో దుర్భిక్ష పరిస్థితులను తెలుసుకొనే నిమిత్తం తాము పర్యటిస్తున్నామని. అయితే ఈ లోపుగా ఈ విపత్కర పరిస్థితులలో తమ బాధ్యతలను మరువరాదని జిల్లా కాంగ్రెసు కార్యకర్తలను ఉద్బోధిస్తూ రాష్ట్ర మంత్రి శ్రీ తోట రామస్వామి ఇటీవల జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో అన్నారు.

రైతులకు పన్నుదీరు ఇవ్వడంపై తాను వ్యతిరేకినని, రైతులకు సహాయం చేయడానికి వేరే పద్ధతులుండాలని ఆయన అన్నారు.

కరవు సహాయక చర్యలకుగాను కేటాయించబడిన నిధులు సక్రమంగా వినియోగపడేటట్టు చూడవలసిందని కార్యకర్తలను ఆయన కోరారు.

రాష్ట్రం దుర్భిక్షంతో సతమతమైపోతూవుంటే పార్టీ తన్నికలలో సీట్లకోసం కుస్తీపట్లు పట్టుకోవద్దని నీటి పారుదల మంత్రి శ్రీ సిద్ధారెడ్డి కార్యకర్తలను ఉద్బోధించారు.

అధికారులుగాని, కంట్రాక్టర్లుగాని అవినీతి జరిపినట్టు తన దృష్టికి కానిపెట్టినట్టయితే చర్య తీసుకొనగలనని ఆయన హామీ ఇచ్చారు.

శ్రీ సాలాది పార్థసారధి మాట్లాడుతూ, మంత్రులు వేదికల మీదనుంచి ఇచ్చిన ఉపన్యాసాలకు ఆచరణ భిన్నంగా వుంటున్నదని ఆరోపిస్తూ మంత్రుల చర్యలు న్యాయవంతంగా వుండాలని అన్నారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. తిరుమలరావు మాట్లాడుతూ, కేటాయించబడిన నిధులు సక్రమంగా వినియోగపడేటట్టుచూడాలని, నిధులు దుర్వినియోగం చేస్తున్నవారి శిక్షించడానికి మంత్రులు వెనుకంజ వేయరాదని అన్నారు.

కాంగ్రెసు సంస్థకు పట్టిన జబ్బును ఏ వైద్యుడు నయం చేయగలడో చెప్పలేనని ఆయన అన్నారు.

దేవాదాయ మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకోవలసిందని సలహా ఇస్తూ కార్యకర్తలకు రాజకీయ తరగతులు అక్టోబరు నాలుగు నుంచి మాలికాపురంలో జరుగుతాయని అన్నారు.

రాజా వి. వి. కృష్ణంరాజు వందన సమర్పణ చేశారు.

## కోడూరు ఉప ఎన్నిక

### ఆరుగురు అభ్యర్థులచే నామినేషన్ల దాఖలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 20— కడప జిల్లా కోడూరు నియోజకవర్గంనుంచి శాసన సభకు జరుగనున్న ఉప ఎన్నికకు ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు.

నామినేషన్లు వేయడానికి మొన్న ఆఖరి రోజు.

కాంగ్రెసుపార్టీ తరపున శ్రీయుతులు పి. చెంచయ్య. వై. శ్రీరాములు. స్వతంత్రపార్టీ తరపున శ్రీయుతులు ఏమ్. రామయ్య. ఎన్. వెంకట సుబ్బయ్య ఇండిపెండెంట్ అభ్యర్థులుగా శ్రీ వై. పెంచలయ్య శ్రీ ఎన్. వెంకటయ్య నామినేషన్లు వేశారు.

నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరు తేదీ 21. అక్టోబరు 13 తేదీ ఎన్నిక జరుగుతుంది.

స్వతంత్ర పార్టీకి చెందిన శ్రీ వై. పెంచలయ్య మృతివల్ల ఈ ఉపఎన్నిక జరుగుతున్నది.

శ్రీ శ్రీరాములు కాంగ్రెసు పార్టీ అధికార అభ్యర్థి.

క్రింది కోర్టుల పనులను పర్యవేక్షించేందుకుగాను పంజాబ్, హర్యానా హైకోర్టులో ఒక జడ్జిని నియమించడానికి నిశ్చయించినట్టు పంజాబ్ గవర్నర్ సలహాదారు డాక్టర్ డి. పి. పవాచే అన్నట్టు చండీఘర్ వార్త.

## శిశు సంక్షేమ సమస్య పరిష్కారం

### సంతృప్తికరంగా లేదని మంత్రి నరసింహారావు విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 20— రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శిశు సంక్షేమం అవసరం గురించి చెబుతూ "ఈ సమస్య పరిష్కారంలో మనం సంతృప్తికర లక్ష్యాన్ని చేరలేకపోయా" మని పేర్కొన్నారు.

రాష్ట్ర శిశుసంక్షేమ మండలి, మానసికంగా అవిటివారైన పిల్లలకోసం నడుపుతున్న పునరావాస కేంద్రానికి విద్యా మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీఅన్సారీ అధ్యక్షత వహించారు.

రాష్ట్ర శిశు సంక్షేమ మండలి అధ్యక్షులు శ్రీ పి. వి. జి. రాజు స్వాగతం చెబుతూ యిటువంటి కేంద్రం ప్రతిజిల్లాలోను ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రంలో 30 మంది పిల్లలు వున్నారని ఆయన చెప్పారు.

మండలి కార్యదర్శి శ్రీ తాకూర్ ఎ. హరిప్రసాద్ మండలి నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. డాక్టర్ పి తిడుపులరావు వందన సమర్పణ కావించారు.

## గన్నవరం తాలూకా ఆస్పత్రి

### మూడేళ్ళ క్రితం మంజూరు అయిన సహాయాన్ని విడుదల చేయాలని మంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 20 — కృష్ణా జిల్లాలోని గన్నవరం తాలూకా ప్రభుత్వ ఆస్పత్రికి మూడు సంవత్సరాల క్రితం మంజూరు చేసిన 16 పడకలను, 1.73 వేల రూపాయలను వెంటనే విడుదల చేయవలసిందిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీని, సాంఘిక కార్యకర్త శ్రీ బి. పాపారావు కోరారు.

## దసరా సందర్భంగా ఖాదీ వస్త్రాలపై రిబేట్

హైదరాబాద్, సెప్టెంబర్ 20— సెప్టెంబర్ 16 వ తేదీనుంచి ఖాదీ వస్త్రాలపై, ఖాదీ రెడీమేడ్ బట్టలపై 10 శాతం రిబేట్ యిస్తారని ఖాదీసమితి ప్రకటించింది. ఇది వందగజాలదర్పాలలో మాత్రమే వుంటుంది

హైదరాబాద్‌ఖాదీసమితివారి ఖాదీభండార్‌లలో తెలంగాణా అంతట ఈ సౌకర్యం వుంటుంది.





విజయవాడ — శ్రీ సరస్వతీ పిక్చర్ ప్యాలెస్ • గుంటూరు — శ్రీ వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్ • తెనాలి — శ్రీ వెంకటేశ్వర టాకీసు • నెల్లూరు — శ్రీరామ్ థియేటర్ (ఎయిర్ కండిషన్డ్) • రాజమండ్రి — విజయటాకీసు
విశాఖపట్నం — శ్రీ రాజేశ్వరి కళామందిర్ • చిత్తూరు — లక్ష్మీ టాకీసు.


# తాడేపల్లిగూడెం తాలూకాలో బీళ్లుగా వదిలివేసిన చేలు

## 57 వేల ఎకరాలువున్నట్టు తహశిల్దారు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 20—

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం తాలూకాలో మొత్తం 57 వేల ఎకరాలకుపైగా ఈ యేడు సాగు చేయకుండా బీడులుగా వదలివేసినట్టు తహశిల్దారు శ్రీ పి వి. సుబ్బారావు నేడిక్కడ వెల్లడించారు

ఈ సార్వా (ఖరీఫ్) పంట అనావృష్టి కారణంగా వాలగు పిర్కాలలో 32 గ్రామాలలో కాల్వ క్రింద, పాతాళ గంగకింద మెరక సాగు చూములలో ఇలా వదలివేశారు.

తాలూకాలో ఏడు పిర్కాలు వున్నాయి. ఆలంపురం పిర్కాలో మాధవరం, ఆరుగొలను, జగన్నాథపురం, ప్రత్తిపాడు గ్రామాలలో బీడుగా వదలివేసిన భూమి రెండు వేల ఎకరాలుపైగా వున్నది.

ఉంగుటూరు పిర్కాలో ఉంగుటూరు, నెల్లమల్లి, వల్లమూడు, గోపీనాథ పట్నం గ్రామాలలో బీడుగావదిలిన భూమి సుమారు ఎనిమిది వేల ఎకరాలు.

వల్లఱర్ల పిర్కాలో అనంతపల్లి, అవపాడు దూబదర్ల, మారెళ్ళమూడి, వల్లఱర్ల, పోతవరం, జీపురుగూడెం, ప్రకాశరావుపాలెం, చోడవరం, తెరికిదర్ల, గుండేపల్లి, అనమునిలంక గ్రామాలలో బీడుగావదిలిన భూమి 30వేల ఎకరాలుపైగా వున్నది.

తాడేపల్లిగూడెం పిర్కాలో అప్పారావుపేట, తాడేపల్లి, వీరంపాలెం, కుంచనపల్లి, కొమ్ముగూడెం, కడకల్లు, కొండ్రుపోలు, జగ్గన్నపేట, కూనవరం, కాడియద్ద, వెంకటరామన్నగూడెం, తాడేపల్లిగూడెంలో 16 వేల ఎకరాలుపైగా బీడుగా వదలివేశారు.

### ఎండిన నూతులు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 20—గత మూడు సంవత్సరాలనుంచి తాడేపల్లిగూడెం పట్నం రైల్వే కాల్వకు ఉత్తర భాగం మెరకలోని ఇండ్లలో, పొలాలలో నూతులు ఎండిపోతున్నాయి. ఈ సంవత్సరం మరీ అధ్వాన్నమయాయి.

### కుంభ వృష్టి

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 20—గురువారంనాడు పశ్చిమగోదావరిజిల్లా అంతటా కుంభవృష్టి కురిసినది.

ఈ వర్షానికి అనావృష్టికి గురయిన మెట్ట ప్రాంతాలలో త్రాగునీటివసతి, పశువులకు పచ్చిక ఇతోధికం అవుతాయి.

మాగాణి ప్రాంతాలలో చివరి చూములకుకూడా నీరు అందడానికి నీటి పారుదల శాఖవారు కాల్వలకు నిండుగా నీరు వదిలారు.

### మాధవరంలో 132 మంది హరిజనులకు నివేశన స్థలాలు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 20—నల్లజర్ల పంచాయతీ సమితికి చెందిన మాధవరంలో 132 మంది హరిజనులకు గత శుక్రవారంనాడు శాసనసభ్యులు శ్రీ గన్నమని సత్యనారాయణమూర్తి నివేశనస్థలాలకుపట్టాలు అందచేశారు.

సభకు శాసనసభ్యులు శ్రీ అల్లూరి కృష్ణారావు అధ్యక్షతవహిస్తూ మాధవరం గ్రామానికి సురక్షిత మంచినీటి పథకాన్ని అమలు జరిపించవలసిన ఆవశ్యకతను వివరించారు.

హరిజనవాడలో కేటాయించిన స్థలంలో పాఠశాల భవనానికి శంకుస్థాపన నల్లజర్ల సమితి అధ్యక్షులు శ్రీ కంతమని శ్రీనివాసరావు చేశారు. నల్లజర్ల బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎన్. వి. ఎస్. సూర్యనారాయణరాజు మాట్లాడారు.

శ్రీ ప్రత్తి శేషయ్య మాట్లాడుతూ మాధవరంలోని మంచినీటి చెరువులోను, మైనరు ఇరిగేషన్ చెరువులోను బోరింగులువేయించడానికి ఉభయ శాసనసభ్యులు తీవ్రకృషి జరపవలెనని కోరారు. జిల్లా ఆదనపు సాంఘిక సంక్షేమశాఖాధికారి శ్రీ సాల్మన్. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ జాన్సన్ కూడా సభలో ప్రసంగించారు.

పంచాయతీ సర్పంచ్ శ్రీ ముత్తా వెంకటేశ్వరరావు తొలుత స్వాగతం పలికారు.

## నెల్లూరు మునిసిపాలిటీ మాజీ చైర్మన్ పి. ఎల్. గుప్తా మృతి

నెల్లూరు, సెప్టెంబర్ 20—నెల్లూరు మునిసిపాలిటీ మాజీ చైర్మన్ శ్రీ పి. ఎల్. గుప్తా మొన్న మరణించారు. ఆయనకు భార్యా పిల్లలు వున్నారు. మునిసిపల్ కౌన్సిలర్లు, పిల్చంధి, ఉపాధ్యాయులు వారిఇంటికి వెళ్ళి సానుభూతి తెలియచేసి వచ్చారు. పట్టణంలోని మునిసిపల్ విద్యాసంస్థలన్నిటికి మొన్న మూసివేశారు.

# తాటిపూడిరిజర్వాయర్ నుంచి ఆయకట్టు భూములకు నీరు

## విడుదలచేయరాదని ప్రభుత్వ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్టణం, సెప్టెంబర్ 20—

తాటిపూడి రిజర్వాయర్ నుంచి ఆయకట్టు భూములకు నీటిని విడుదల చేయరాదని ప్రభుత్వం నిర్ణయించింది.

నిన్న ఇక్కడ జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎల్. శివరామ్ మేజర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్‌తోను, ప్రజారోగ్య ఇంజనీరింగ్ చీఫ్ ఇంజనీర్‌తోను చర్చలు జరిపిన అనంతరం ఈ నిర్ణయం చేయబడింది.

నదీ ప్రవాహం చాల తక్కువగావున్న ఈ స్థితిలో విశాఖపట్టణం టౌన్‌కు, పరిశ్రమలకు అవసరమైన నీటిని విలవచేయడం చాల అవసరమని జిల్లాకలెక్టర్ "ఆంధ్రజ్యోతి"ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు.

ఇప్పటున్న పైర్ల నిమిత్తం 268 అడుగుల ప్రమాణానికి మించివున్న నీటిని వదలడం జరుగుతుందని శ్రీ శివరామ్ వెల్లడించారు.

తాటిపూడి రిజర్వాయర్ నీటిని ఇరిగేషన్ నిమిత్తం విడుదల చేయాలని కోరుతూ సత్యాగ్రహం ప్రారంభిస్తానని ప్రకటించిన శ్రీ జి. వి. అప్పారావుకు పరిస్థితిని వివరించి చెప్పినట్టు కలెక్టర్ వెల్లడించారు. నిర్ణయాన్ని పునఃపరిశీలించ వలసిందని కలెక్టర్ శ్రీ అప్పారావుకు విజ్ఞప్తి చేశారు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: N. Ila Venkateswararao